RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:137 TUESDAY ,OCTOBER 27 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :137 మంగళవారం, అక్టోబర్ 27, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం అత్యంత వైభవం



●సిరిసిల్లలో మిన్నంటిన భక్తిశ్రద్ధలు ●గోవింద నామస్మరణతో పరవశించిన పట్టణం ●ఘనంగా రథోత్సవం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేటీఆర్

రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక అక్టోబర్ 26: సిరిసిల్ల పట్టణంలో జరుగుతున్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటులేకుండా భారీ బందోబస్తు మధ్య రథయాత్ర ఉత్సవాలు అత్యంత విజయవంతమయ్యాయి గోవిందా గోవిందా అంటూ భక్తజనులు చేసిన నామస్మరణతో సిరిసిల్ల ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది స్వామివారి దివ్య రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది రథంపై కొలువుదీరిన శ్రీవారిని దర్శించుకున్న భక్తులు తన్మయత్వంతో మిగతా2లో



తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్ర సానుకూలత

ముంబై తెలంగాణ పత్రిక: తెలంగాణ నీటిపారుదల రంగానికి అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పురోగతిపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తో సహ్యాద్రి ప్రభుత్వ అతిథి గృహంలో సమావేశమయ్యారు. గతంలో అనుకున్న 148 మీటర్ల ఎత్తు వల్ల తెలంగాణ అవసరాలు తీరవని, భూ గురుత్వాకర్షణ శక్తి ద్వారా నీటిని తరలించాలంటే బ్యారేజీని 152 మీటర్ల ఎత్తుతో నిర్మించడమే ఏకైక మార్గమని తెలంగాణ బృందం స్పష్టం చేసింది. బ్యారేజీ ఎత్తు పెంపు వల్ల మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు ఆ రాష్ట్ర నిబంధనల ప్రకారమే పూర్తి పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించింది. ఉమ్మడి మిగతా2లో

హైదరాబాద్‌లో బీజేపీ మహా పాదయాత్ర...


నవంబర్ 2న అమిత్ షా రాక

‘లోక్ తంత్ర బచావో... అరాచకత హఠావో’ పేరుతో లక్ష మందితో భారీ యాత్ర

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

హైదరాబాద్ వేదికగా భారతీయ జనతా పార్టీ నిర్వహించనున్న మహా పాదయాత్రకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నవంబర్ 2న తెలంగాణకు రానున్నారు. ‘లోక్ తంత్ర బచావో... అరాచకత హఠావో’ పేరుతో సుమారు లక్ష మందితో నిర్వహించే ఈ బృహత్ పాదయాత్ర కార్యక్రమంలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకత్వం, లక్ష మంది జన సమీకరణే లక్ష్యంగా విస్తృతస్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తోంది.


బియ్యం అక్రమాలపై సీఐడీ కొరడా రైస్ మిల్లర్లపై దాడులు, ఐదుగురు మిల్లు యజమానుల అరెస్ట్..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపుతున్న బియ్యం అక్రమాల వ్యవహారంపై నేర పరిశోధన విభాగం (సీఐడీ) అధికారులు తమ విచారణను వేగవంతం చేస్తూ కఠిన చర్యలకు ఉపక్రమించారు. ప్రభుత్వ ధాన్యం మిల్లింగ్‌లో భారీ అక్రమాలకు పాల్పడి, ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన ఘటనలపై సీఐడీ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ములుగు జిల్లాకు చెందిన ఐదుగురు ప్రముఖ రైస్ మిల్లు మిగతా2లో

అంబర్‌పేటలో వి.హెచ్. ఆధ్వర్యంలో ఘనంగా వరుణ యాగం

సమృద్ధిగా వర్షాలు కురవాలని వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో వి.హెచ్. ఆధ్వర్యంలో వరుణ యాగం ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రైతాంగానికి మేలు జరగాలని ఆకాంక్షిస్తూ వేదపండితుల సమక్షంలో ప్రత్యేక మిగతా2లో



మాదాపూర్‌లో వ్యభిచార కేంద్రంపై పోలీసుల దాడులు

ఓరియన్ ఎలిగెంట్ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో సోదాలు..

నిర్వాహకుడిపై కేసు నమోదు..శ్రీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

మాదాపూర్ హైదరాబాద్ రాజధాని నగరంలోని మాదాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ఓరియన్ ఎలిగెంట్ సర్వీస్ అపార్ట్‌మెంట్‌పై పోలీసులు దాడులు నిర్వహించారు. అందుతున్న వివరాల ప్రకారం... అపార్ట్‌మెంట్‌లోని రూమ్

తెలంగాణకు అతి భారీ వర్ష సూచన...



మరో 8 జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ అధికారులు 2

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త..

లబ్ధిదారులు ఆందోళన చెందవద్దన్న మంత్రి పొంగులేటి రూ.40 వేల కోట్లతో 8 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం తరువాతి విడతల్లోనూ అర్హులకు ఇళ్ల కేటాయింపు



హైదరాబాద్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు

-రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసులో పురోగతి -ఇంట్లో పనిచేసే యువతి సహా నలుగురు నేపాలీ నిందితుల అరెస్ట్ -దోపిడీని అడ్డుకోవడంతో మహిళను ఊపిరాడకుండా చేసి హత్య చేసిన ముఠా -పనిమనిషి ధర్మ అలియాస్ కల్పననే కీలక సూత్రధారిగా గుర్తించిన పోలీసులు -దేశవ్యాప్తంగా, నేపాల్ సరిహద్దుల్లో ఐదు నెలలు గాలించి నిందితులను పట్టుకున్న సిట్ 2



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

హైదరాబాద్‌లో బీజేపీ మహా పాదయాత్ర...

హైదరాబాద్ వేదికగా భారతీయ జనతా పార్టీ నిర్వహించనున్న మహా పాదయాత్రకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నవంబర్ 2న తెలంగాణకు రానున్నారు. 'లోక్ తంత్ర బచావో... అరాచకత హఠావో' పేరుతో సుమారు లక్ష మందితో నిర్వహించే ఈ బృహత్ పాదయాత్ర కార్యక్రమంలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకత్వం, లక్ష మంది జన సమీకరణే లక్ష్యంగా విస్తృతస్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తోంది.

మాదాపూర్‌లో వ్యభిచార కేంద్రంపై పోలీసుల దాడులు

మాదాపూర్ హైదరాబాద్ రాజధాని నగరంలోని మాదాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ఓరియన్ ఎలిగెంట్ సర్వీస్ అపార్ట్‌మెంట్‌పై పోలీసులు దాడులు నిర్వహించారు. అందుతున్న వివరాల ప్రకారం... అపార్ట్‌మెంట్‌లోని రూమ్ నంబర్ 204లో విదేశీ మహిళలతో వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు ఈ సోదాలు చేపట్టారు. ఈ కేంద్రాన్ని ఢిల్లీకి చెందిన నాయక్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. సర్వీస్ అపార్ట్‌మెంట్‌ను అడ్డాగా చేసుకుని ఈ కార్యకలాపాలు సాగిస్తున్నారనే ఆరోపణలపై పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

తెలంగాణకు అతి భారీ వర్ష సూచన...


మరో 8 జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ అధికారులు

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు రాష్ట్రానికి ప్రత్యేక వర్ష హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. వీటితో పాటు మరో 8 జిల్లాల్లో వర్షాలు పడతాయని, రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు. అతి భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారుల సూచనలను తప్పక పాటించాలని కోరారు..

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త..

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నిర్మాణం పూర్తిచేసుకుని ఫైనల్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి త్వరలోనే ఆ మొత్తాన్ని జమ చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఇల్లు పూర్తయినా ఫైనల్ బిల్లు ఇంకా రాలేదని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని నిరుపేదలకు పక్కా గృహాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల చొప్పున, మొత్తం రూ. 40 వేల కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు.

జడ గంగయ్య యాదవ్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



అక్టోబర్ 26 మిర్యాలగూడ :

నియోజకవర్గం పరిధిలోని వేములపల్లి మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ జడ రాములు యాదవ్ తండ్రి కీ.శే. జడ గంగయ్య యాదవ్ దశదిన కర్మ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ గంగయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు... అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్ర సానుకూలత

బ్యారేజీ ఎత్తు పెంపు వల్ల మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు ఆ రాష్ట్ర నిబంధనల ప్రకారమే పూర్తి పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్థిక వెనుకబాటుతనం, గిరిజనులు, ఆదివాసీల దశాబ్దాల సాగు, తాగునీటి ఆకాంక్షలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఈ బ్యారేజీ రెండు రాష్ట్రాల మధ్య అనుబంధాన్ని పెంచే ఒక వారధి అని పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాలు, సరిహద్దు ప్రాంత ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎత్తు పెంపు ప్రతిపాదనను పునఃపరిశీలించేందుకు ఫడ్నవీస్ సూత్రప్రాయంగా అంగీకరించారు. నీటి లభ్యత, సాంకేతిక అంశాలు, ముంపు ప్రాంతాలు, పరిహారం అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేసి ప్రణాళిక రూపొందించడానికి రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దశాబ్దాల నాటి ప్రాణహిత తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు సమస్య పరిష్కారానికి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఈ అంతర్రాష్ట్ర సమావేశం కొత్త ఆశలు చిగురింపజేసింది.

శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం అత్యంత వైభవం

గోవిందా గోవిందా అంటూ భక్తజనులు చేసిన నామస్మరణతో సిరిసిల్ల ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది స్వామివారి దివ్య రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది రథంపై కొలువుదీరిన శ్రీవారిని దర్శించుకున్న భక్తులు తన్మయత్వంతో పులకించిపోయారు స్వామివారి దర్శనం కోసం భక్తులు ఉదయం నాలుగు గంటల నుండి బారులు తీరడంతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఈ రథోత్సవం భక్తులకు అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని నేత్రపర్వాన్ని అందించింది ఈ పవిత్ర వేడుకలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ తో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య పురపాలక సంఘం అధ్యక్షులు జిందం కళా చక్రపాణి తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బియ్యం అక్రమాలపై సీఐడీ కొరడా రైస్ మిల్లర్లపై దాడులు, ఐదుగురు మిల్లు యజమానుల అరెస్ట్..!

రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపుతున్న బియ్యం అక్రమాల వ్యవహారంపై నేర పరిశోధన విభాగం (సీఐడీ) అధికారులు తమ విచారణను వేగవంతం చేస్తూ కఠిన చర్యలకు ఉపక్రమించారు. ప్రభుత్వ ధాన్యం మిల్లింగ్‌లో భారీ అక్రమాలకు పాల్పడి, ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన ఘటనలపై సీఐడీ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ములుగు జిల్లాకు చెందిన ఐదుగురు ప్రముఖ రైస్ మిల్లు యజమానులను అధికారులు అరెస్ట్ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లింగ్ రంగంలో తీవ్ర సంచలనం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం నిబంధనల ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కింద రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని కేటాయిస్తుంది. మిల్లర్లు ఆ ధాన్యాన్ని నిర్ణీత సమయంలో బియ్యంగా మార్చి తిరిగి ప్రభుత్వానికి లేదా పౌరసరఫరాల సంస్థకు అప్పగించాల్సి ఉంటుంది. అయితే ఈ ప్రక్రియలో కొందరు మిల్లర్లు భారీగా ధాన్యాన్ని పక్కదారి పట్టించడం, నాణ్యతలేని బియ్యాన్ని అప్పగించడం వంటి తీవ్రమైన అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో ఆధారాలు లభ్యమయ్యాయి. పౌరసరఫరాల శాఖ, సీఐడీ దర్యాప్తులో శ్రీమాతా ఆగ్రోటెక్, లేపాక్షి ఇండస్ట్రీస్, ఎల్ఎస్ఆర్ మోడ్రన్ రైస్ మిల్, బెన్నీ రైస్ మిల్ యాజమాన్యాల అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. వీటితో పాటు శ్రీరామ్ ఇండస్ట్రీస్, బాదం ఇండస్ట్రీస్, వైష్ణవి ఇండస్ట్రీస్ యజమానులపై స్పష్టమైన ఆధారాలతో కేసులు నమోదయ్యాయి. ఈ మిల్లులపై ప్రధానంగా రెండు రకాలైన విధివిధానాల ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వం నుంచి పొందిన వేల టన్నుల ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించుకుని పక్కదారి పట్టించడం మొదటిది కాగా, పంపిణీకి ప్రభుత్వం అందించిన నాణ్యమైన సన్న బియ్యం స్థానంలో చౌకగా లభించే దొడ్డు బియ్యాన్ని మార్చి ప్రభుత్వానికి సమర్పించడం రెండవది. ఈ రెండు పద్ధతుల ద్వారా మిల్లర్లు భారీ స్థాయిలో అక్రమంగా ఆర్థిక ప్రయోజనం పొందినట్లు దర్యాప్తు సంస్థ గుర్తించింది. ఈ అక్రమాల ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 1.69 కోట్ల మేర తీవ్ర నష్టం వాటిల్లినట్లు సీఐడీ అధికారులు ప్రాథమికంగా లెక్కలు వేశారు. ధాన్యాన్ని అక్రమంగా తరలించిన తీరు, ఇందులో పాల్గొన్న పాత్రధారుల పరిమాణం, ఇతర అధికారుల ప్రోత్సాహం ఉందా అనే విషయాలపై సీఐడీ లోతైన దర్యాప్తు జరుపుతోంది. ములుగు జిల్లాలోని సంబంధిత మిల్లులలోని నిల్వల రికార్డులు, మిల్లింగ్ లాగ్ పుస్తకాలు, క్రయవిక్రయాల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు కాబడిన మిల్లుల యజమానులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరినీ విచారించనున్నట్లు సీఐడీ అధికారులు స్పష్టం చేశారు. ఈ కుంభకోణంలో మిగిలిన ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లుల పాత్రపై కూడా నిఘా వర్గాలు నిరంతరం కన్ను వేసి ఉంచాయి. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతుండటంతో రానున్న రోజుల్లో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం..?

అంబర్‌పేటలో వి.హెచ్. ఆధ్వర్యంలో ఘనంగా వరుణ యాగం

సమృద్ధిగా వర్షాలు కురవాలని వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు

ఆధ్వర్యంలో వరుణ యాగం ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రైతాంగానికి మేలు జరగాలని ఆకాంక్షిస్తూ వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వరుణ యాగంలో భాగంగా పూజారులు సంప్రదాయబద్ధంగా క్రతువును జరిపించారు. ఈ సందర్భంగా యాగానికి అవసరమైన పూజా సామగ్రి, పుష్పాలు, పండ్లతో ప్రత్యేక వేదికను అలంకరించారు.
వేదమంత్రోచ్చారణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే వ్యవసాయ రంగం బలోపేతం కావడంతో పాటు చెరువులు, కుంటలు, జలాశయాలలో నీటి మట్టాలు పెరుగుతాయి. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు పుష్కలంగా అందాలనే ఉన్నతమైన ఆకాంక్షతో వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ప్రకృతి అనుకూలించి సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటూ ఈ యాగాన్ని నిర్వహించారు...

హైదరాబాద్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు

హైదరాబాద్ నగరంలో తీవ్ర సంచలనం సృష్టించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి రే వినయ్ రంజన్ భార్య తనుజా రంజన్ హత్య కేసులో ఐదు నెలల తర్వాత కీలక పురోగతి లభించింది. ఈ దారుణానికి సూత్రధారిగా వ్యవహరించిన ఇంట్లోని పనిమనిషి ధర్మ అలియాస్ కల్పన సహా నలుగురు నేపాలీ నిందితులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ) దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో, భారత్-నేపాల్ సరిహద్దుల్లో ఐదు నెలల పాటు గాలించి నిందితులను కదలికలను గుర్తించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోమవారం మీడియా సమావేశంలో ఈ అరెస్టుల వివరాలను వెల్లడించారు. నిందితులైన ధర్మ అలియాస్ కల్పన (26), గణేశ్ బి.కె (31), చంద్ర బహదూర్ థమన్ (44), గణేశ్ బహదూర్ షాహి (37)లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని చెప్పారు.


పక్కా ప్రణాళికతో దోపిడీ, హత్య

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మే 7, 8 తేదీల మధ్య రాత్రి ప్రశాసన్ నగర్‌లోని తనూజ రంజన్ నివాసంలోకి చొరబడిన నిందితులు, ఆమెను కదలకుండా బంధించి, ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం ఇంట్లోని 225 గ్రాముల బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులతో పరారయ్యారు. ఈ కేసులో ఇంట్లో పనిచేసే ధర్మ తిరువా అలియాస్ కల్పన (26) కీలక పాత్ర పోషించింది. నేపాల్‌లోని సుర్ఖేత్ జిల్లాకు చెందిన కల్పన, జూన్ 2025లో బంధువుల ద్వారా హైదరాబాద్ వచ్చి, నెలకు రూ. 20,000 జీతానికి తనూజ ఇంట్లో పనికి కుదిరింది. పనిలో చేరినప్పటి నుంచి పుణెలో ఉంటున్న బికాస్ అనే నేపాల్ జాతీయుడితో ఆమె టచ్‌లో ఉంది. యజమానురాలి ఇంట్లో ఉన్న ఆస్తులు, నగదు, బంగారు ఆభరణాల గురించి బికాస్ తరచూ అడిగి తెలుసుకునేవాడు. ఇంట్లో దోపిడీకి సహకరిస్తే వాటా ఇస్తానని ఆశ చూపడంతో కల్పన అంగీకరించింది. ఏప్రిల్ 2026లో అనారోగ్యంతో ఉన్న తన తండ్రిని చూసేందుకు పుణే వెళ్లిన కల్పన, అక్కడ ఈ ముఠాలోని ఇతర సభ్యులను కలుసుకుంది. మే 4న యజమానురాలు తనూజ బెంగళూరు వెళ్తున్నట్లు తెలియగానే, కల్పన వెంటనే ముఠాకు సమాచారం ఇచ్చింది. దీంతో మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లాలో గణేశ్ బహదూర్ షాహి, శంకర్ చంద్ర లామా, సునీల్ పరియార్ సమావేశమై, అద్దెకు తీసుకున్న మారుతి ఎర్టిగా కారులో పుణే చేరుకున్నారు. అక్కడ మరికొందరితో కలిసి హైదరాబాద్‌కు ప్రయాణమయ్యారు.

మండల గ్రామపంచాయతీ వార్డు మెంబర్ల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక

అక్టోబర్ 26 మాడుగులపల్లి:

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర వార్డు మెంబర్ల కోఆర్డినేటర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మండల వార్డు మెంబర్ల ఫోరం ఎలిజాల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్డ్ మెంబర్లకు ఐదు ప్రత్యేకమైన డిమాండ్లను ఇవ్వాలని వారి కోరారు వార్డు సభ్యులకు నెలకు 3000 రూపాయల గౌరవ వేతనం కల్పించాలి, వార్డుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి, ప్రతి వార్డు సభ్యునికి ప్రత్యేక హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలి, వార్డు సభ్యుడు మరణించిన సందర్భంలో ఆయన కుటుంబం వారికి ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలి, గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శిలాఫలకాలపై వార్డు మెంబర్ పేర్లను



నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, ఉపాధ్యక్షులుగా తవిటి లక్ష్మణ్ ముదిరాజ్, నాగరాజు, శ్రీను, రవీందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డేబోయిన శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు పగిళ్ల గణేష్, ప్రధాన కార్యదర్శి,ఆవుల వెంకన్న, పగిళ్ల వెంకన్న, సహాయ కార్యదర్శిలు నాగరాజు, శేఖర్, పూసపాటి జలంధర్, మండల ఫోరం మహిళా అధ్యక్షురాలు వనపట్ల సుశీల, వర్కింగ్ ప్రెసిడెంట్ చెరుకుపల్లి శివరాణిరాజు, ప్రధాన కార్యదర్శులు మర్రి కలమ్మ, చల్ల మాధవి, ఉపాధ్యక్షులు యశోద, కవిత, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)





మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఆదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తో కలిసి పాల్గొన్నారు.శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని కలెక్టర్ పేర్కొన్నారు.రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారన్నారు. మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణం గానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుదైక కుటుంబం అనే భావన రామాయణం తో ముడిబడి ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపు కోవడం సంతోషకరమ ని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్, కలెక్టరేట్ పరిపా లన అధికారి ప్రకాష్ , బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శనీయం

-జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

-తప్పులు సరిచెసుకుని మారితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 26 అక్టోబర్





మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పురాణ కథనాల ప్రకారం, తొలినాళ్లలో రత్నాకరుడిగా దారి దోపిడీలకు పాల్పడిన వాల్మీకి, సప్తర్షుల బోధన లతో ఆత్మపరిశీలన చేసుకుని తన జీవితాన్ని మార్చు కున్నారని తెలిపారు. అనంతరం కఠోర తపస్సుతో మహర్షిగా ఎదిగి, ఆదికావ్యమైన రామాయణాన్ని రచి ంచి ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, మాన వతా విలువలను చాటిచెప్పారని పేర్కొన్నారు. మనిషి తన తప్పులను గుర్తించి సన్మార్గంలో నడవాలని సంకల్పించుకుంటే జీవితంలో గొప్ప మార్పు సాధ్యమవుతుందని వాల్మీకి జీవితం నిరూపిస్తోంద న్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకుని సత్ప్రవర్తనతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, డీఎస్పీ రంగనాథ్, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర ఏటీఎం చోరీ ముఠా గుట్టురట్టు

-రాజస్థాన్‌లో ప్రధాన నిందితుడి అరెస్ట్

కామారెడ్డి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాగాంధారి ఎస్‌బీఐ ఏటీఎం చోరీ కేసులో కామారెడ్డి పోలీసులు సంచలన విజయం సాధించారు. 5 ప్రత్యేక బృందాలతో 5 రాష్ట్రాల్లో గాలింపు చేపట్టి రాజస్థాన్‌లో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర వెల్లడించారు. గాంధారి ప్రధాన రహదారిలోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద అక్టోబర్ 10న అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నైటీలు, మాస్కులు ధరించి సీసీ కెమెరాలపై నలుపు స్ప్రే కొట్టి గ్యాస్ కట్టర్‌తో ఏటీఎంను ధ్వంసం చేసి రూ. 25,45,900 నగదు ఉన్న 5 బాక్సులతో పరారయ్యారు. దీనిపై గాంధారి పీఎస్‌లో కేసు నమోదైంది. కేసు తీవ్రత దృష్ట్యా ఎస్పీ ఆదేశాలతో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్సైలు ఆంజనేయులు, పుష్పరాజ్‌లు సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేశారు. నిందితులు నల్ల స్కార్పియో వాహనంలో తిరుగుతూ పోలీసుల కళ్లుగప్పేందుకు నకిలీ నంబర్ ప్లేట్లు మారుస్తున్నారు. సెప్టెంబర్ లో కరీంనగర్ లో రెండు ఏటీఎంలలో చోరీ చేసినట్లు తేలింది. అక్టోబర్ 10న రాత్రి గాంధారి వచ్చే దారిలో ఓ వెల్డింగ్ షాప్ తాళం పగులగొట్టి ఆక్సిజన్ సిలిండర్, పరికరాలు దొంగిలించి ఆ తర్వాత ఏటీఎం చోరీకి పాల్పడ్డారు.

దమ్మపేటలో వ్యవసాయ మోటర్ల కేబుల్ వైర్ల చోరీ

-రెండు మోటర్ల నుంచి వైర్లు కత్తిరించిన దొంగలు.. రైతుల ఆందోళన

తెలంగాణ పత్రిక, దమ్మపేట, అక్టోబర్ 26





మండల కేంద్రం దమ్మపేటలో వ్యవసాయ మోటర్ల కేబుల్ వైర్ల చోరీకి గురి అయిన సంఘటన సోమవారం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన రైతులు దారా జనార్ధనరావు, గాజుబోయిన శ్రీను లకు చెందిన రెండు వ్యవసాయ మోటర్ల వైర్లను గుర్తుతెలియని దొంగలు కత్తిరించి ఎత్తుకెళ్లారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి వ్యవసాయ మోటర్లకు సంబంధించిన కేబుల్ వైర్లను దొంగలు కత్తిరించి తీసుకెళ్లారు. సోమవారం ఉదయం వ్యవసాయ భూములకు నీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు ఈ విషయాన్ని గుర్తించారు. సబ్‌మెర్సిబుల్ మోటర్ నుంచి మెయిన్ బోర్డు వరకు ఉండే కేబుల్ వైర్లు కత్తిరించి ఉండటాన్ని చూసి ఆందోళన వ్యక్తం చేశారు. రెండు మోటర్ల వద్ద ఒక్కోదానికి సుమారు 25 మీటర్ల చొప్పున వైర్లు కత్తిరించుకెళ్లినట్లు రైతులు తెలిపారు. మీటరు వైరు ధర సుమారు రూ. 160 ఉండటంతో మొత్తం రూ. 8 వేల విలువైన కేబుల్ వైర్లు చోరీకి గురైనట్లు వాపోయారు. గతంలో కూడా చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులకు చెందిన వ్యవసాయ మోటర్ల వైర్లు చోరీకి గురైన ఘటనలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. వరుసగా జరుగుతున్న ఈ చోరీలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ మోటర్ల వైర్ల చోరీలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, చోరీలకు పాల్పడుతున్న వారిని గుర్తించి పట్టుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు కరపత్రం ఆవిష్కరణ

-2023 వరకు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఓటు నమోదు చేసుకోవాలి: పందిరి నాగిరెడ్డి

-ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించండి

సూర్యాపేట ।। అక్టోబర్ 26 ।। తెలంగాణ పత్రిక ।। జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ ।।





2027లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 2023 వరకు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి సూచించారు. ఈ మేరకు సోమవారం ఎంఎస్ విద్యాసంస్థల్లో ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన కరపత్రాన్ని కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈఓ ఎస్.ఎస్. రావు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా రహీం, సునీతలకు ఓటరు నమోదు చేయించి, నమోదు పత్రాన్ని అందజేశారు. అనంతరం పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ, తమ విద్యాసంస్థలకు చెందిన శ్రీ సాయి వికాస్ డిగ్రీ కళాశాల, తేజ ఫార్మసీ కళాశాలల్లో చదివి అర్హత కలి గిన విద్యార్థులు ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఓటు నమోదు కోసం ఆసక్తి గల విద్యార్థులు తమ కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తేజ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి రెడ్డి, ఎంఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. ప్రసా ద్‌తో పాటు జూనియర్, ఫార్మసీ కళాశాలల అధ్యాప కులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా సింగూరు జలాశయం నుంచి రోజు విడిచి రోజు బల్క్ నీటి సరఫరా

-నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి

-మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ ఎస్. స్వప్న

కామారెడ్డి ,అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఎల్‌నినో ప్రభావంతో కామారెడ్డి జిల్లాలో గల సింగూరు జలాశయంలో నీటిమట్టం తగ్గుతున్న నేపథ్యంలో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బల్క్ నీటి సరఫరాను రోజు విడిచి రోజు అందించాలని నిర్ణయించినట్లు బాన్సువాడ మిషన్ భగీరథ గ్రిడ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్. స్వప్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 28న ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాలకు, 29న బాన్సువాడ, బోధన్ నియోజక వర్గాలకు బల్క్ నీటిని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, నీటి వృథాను అరికట్టాలని సూచించారు. అలాగే, అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ నీటి వనరులను ముందు గానే సిద్ధం చేసుకోవాలని కోరారు. నీటి కొరతను అధిగమించేందుకు ప్రజలందరూ సహకరించాలని ఈఈ ఎస్. స్వప్న విజ్ఞప్తి చేశారు.

నేడు కామారెడ్డికి తమిళనాడు మాజీ ఎమ్మెల్యే రాక

కామారెడ్డి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



"ఓటు బచావో – దేశ్ బచావో" కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులు, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే జె.ఎం.హెచ్. ఆసన్ మౌలానా సోమవారం కామారెడ్డికి రానున్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలకనున్నారు. అనంతరం మంగళవారం ఉదయం 10 గంటలకు కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో జె.ఎం.హెచ్.ఆసన్ మౌలానా పాల్గొని "ఓటు బచావో – దేశ్ బచావో" కార్యక్రమం ఉద్దేశ్యాలను వివరించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ జిల్లా, మండల అధ్యక్షులు, డీసీసీ కార్యవర్గ సభ్యులు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పిలుపునిచ్చారు.

ఆర్‌టీఐ చట్టంపై శిక్షణ పొందిన దమ్మపేట సర్పంచ్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం



తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 26

దమ్మపేట: దమ్మపేట గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు హైదరాబాద్‌లో సమాచార హక్కు చట్టంపై రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కక్కరాల రమేష్, పట్టణ అధ్యక్షుడు చిన్నచెట్టు చిట్టిబాబు, సీనియర్ నాయకుడు అత్తులూరి వెంకట రామారావు, మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, పగడాల కృష్ణారావు, పగడాల అరుణ్, గట్ల సర్వేశ్వరరావు, వేముల శ్రీను, గట్ల నాగరాజు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దమ్మపేట మండలంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 26





దమ్మపేట: మండలంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయణ మహాకావ్యాన్ని రచించి, సమాజానికి ధర్మం, నీతి, సత్యం వంటి గొప్ప విలువలను చాటిచెప్పిన వాల్మీకి మహర్షి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భోగి సత్యం, భోగి నరసింహారావు, మల్లా రాంబాబు, మురికి రాంబాబు, మినుగు పాపారావు, కొండా ప్రసాద్, మల్లాచిన్న, మల్లా దుర్గయ్య, నల్లపోతుల నాగార్జున, జల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలి



ముధోల్:26అక్టోబర్(తెలంగాణ పత్రిక)

వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ముదిరాజ్ సంఘ సభ్యులు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా జెండాను ఆవిష్కరించి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సత్యం, ధర్మం, న్యాయం, మానవీయ విలువల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఆదికవి వాల్మీకి మహర్షి అని అన్నారు.వాల్మీకి మహర్షి సామాన్య వ్యక్తిగా జీవించి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషులు బోధనల ద్వారా మహర్షిగా మారి అద్భుతమైన రామాయణాన్ని రచించిన గొప్ప వ్యక్తి కొనియాడారు. ఈ కార్యక్రమం లో వీడీసీ అధ్యక్షులు విట్టల్, ముదిరాజ్ సంఘ సభ్యులు కోరి పోతన్న, వరగంటి జీవన్, భూమేష్, పండరి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవస్థానంలో పౌర్ణమి పూజలు



ఇల్లంతకుంట అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక



మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవస్థానంలో ప్రతి పౌర్ణమి రోజున నిర్వహించే ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఎల్లమ్మ తల్లికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సుదగోని వంశస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గోపాలస్వామి గుడి భూములను పరిరక్షించాలి



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలోని అతి పురాతన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ భూములను పరిరక్షించాలని మాజీ ఎంపీపీ సమిండ్ల శ్రీనివాసరావు ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల రవీందర్ గౌడ్, సోమవారం తహసీల్దార్ బషీరొద్దీన్ ను కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్యాక్రాంతమైన, కొందరు అక్రమంగా అమ్ముకున్న వేణుగోపాలస్వామి గుడి భూములను గుర్తించి స్వాధీనం పరచాలని కోరారు. ఆలయ భూములకు హద్దులు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల రవీందర్ గౌడ్, కన్న రమేశ్ గౌడ్, మాదాసు అంజన్న పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల దృవీకరణ పత్రాల జారీలో జాప్యంపై వినతి.

రాయికల్ మండల అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన సామజిక సేవకులు మహమ్మద్ షాకీర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ప్రతి షాత్మకంగా కుటుంబ సభ్యుల దృవీకరణ పత్రాలకు అనేక అంది ప్రజలు మీసేవ పోర్టల్ లో దరఖాస్తు చేసుకున్నప్పటికిని జారీ ప్రక్రి య అసలే ప్రారంభం కాలేదు అసలు దరఖాస్తులపై విచారణ కూడ చేపట్టలేదు నాట్ వ్యూవ్ అని చూపిస్తుంది ప్రజలు బ్యాంకు తదితర సేవల దరఖాస్తులకు ఫ్యామిలీ మెంబర్ దరఖాస్తు అవసరం అయిన ప్పటికిని జారీ చెయ్యకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొ కుంటున్నారు కావున తక్షణమే స్పందించి కుటుంబ దృవీకరణ పత్రాలు జారీ చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

నీళ్లు.. కరెంటు లేక ఎండిన పంట.. ఆవేదనతో నిప్పంటించిన రైతు!

-కౌలు ఎలా కట్టాలి.. పెట్టుబడి ఎలా తీర్చాలి.. కుటుంబాన్ని ఎలా పోషించాలి?

-చేతికొచ్చే సమయంలో ఎండిపోయిన పంట..

కన్నీరుమున్నీరవుతున్న రైతు కుటుంబం

సూర్యాపేట ॥ అక్టోబర్ 26 ॥ తెలంగాణ పత్రిక ॥ జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ ॥



పంట చేతికొచ్చే సమయంలో నీరు, విద్యుత్ సక్రమంగా అందక పంట ఎండిపోవడంతో తీవ్ర ఆవేదనకు గురైన ఓ రైతు తన పంటకు నిప్పంటి ంచిన విషాద ఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రైతు యాతాకుల మల్లయ్య నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. అయితే పంట చేతికొచ్చే సమయంలో సాగునీరు, విద్యుత్ సరిపడా అందకపోవడంతో మూడు ఎకరాల్లో పంట ఎండిపోయింది. ఎంతో కష్టపడి సాగు చేసిన పంట కళ్లముందే ఎండిపోవ డంతో తీవ్ర మనోవేదనకు గురైన మల్లయ్య, ఆవేద నతో ఎండిన పంటకు నిప్పంటించాడు. పంట సాగు కోసం చేసిన పెట్టుబడి ఎలా తిరిగి చెల్లించాలి? భూమి కౌలు ఎలా కట్టాలి? అప్పులు ఎలా తీర్చాలి? కుటుంబాన్ని ఎలా పోషించాలి? అన్న ఆందోళనతో రైతు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. రైతులు పంటలు సాగు చేసే సమయంలో అవసర మైన నీరు, విద్యుత్ సక్రమంగా అందకపోతే తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోంది. పంట చేతికొచ్చే దశలో ఇలాంటి నష్టాలు ఎదురైతే రైతు కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయి. రైతు యాతాకుల మల్లయ్యకు జరిగిన నష్టంపై సంబంధిత అధికారులు స్పందించి, పంట నష్టాన్ని పరిశీలించి, అర్హత మేరకు తగిన సహాయం అందించాలని స్థానికులు కోరుతు న్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

-మార్కెట్ సిబ్బందికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సూచన

సూర్యాపేట । తెలంగాణ పత్రిక । అక్టోబర్ 26 । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మార్కెట్ సిబ్బందికి సూచించారు. మార్కెట్ యార్డులో రైతులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెట్‌కు వచ్చే రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. రైతులకు తాగునీరు, భోజనం తదితర సదుపాయాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు కేవలం రూ.5కే భోజనం అందించే కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ప్రతి రైతుకు సకాలంలో భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. రైతులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. రైతులు మార్కెట్ యార్డుకు వచ్చినప్పటి నుంచి వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించి తిరిగి వెళ్లే వరకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కొప్పుల వేణారెడ్డి సూచించారు. రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా మార్కెట్ యార్డులో మెరుగైన సౌకర్యాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు.

ఎల్‌నినో ప్రభావం.. సూర్యాపేటలో మండిపోతున్న నిత్యావసర ధరలు!

-కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

-వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్

సూర్యాపేట । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



సూర్యాపేట జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎల్‌నినో ప్రభావం, జిల్లావ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులతో పంటల దిగుబడులు తగ్గడం ధరల పెరుగుదలకు కారణమవుతోందని వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ పేర్కొన్నారు. బియ్యం, పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు ఇలా ఏ నిత్యావసర వస్తువు కొనాలన్నా ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలపై ధరల భారం

వర్షాలు లేక పంటల దిగుబడులు తగ్గడం ఒకవైపు, మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం మరోవైపు ప్రజల జీవనాన్ని భారంగా మారుస్తున్నాయని చెరుకు శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా రోజువారీ కూలీ పనులపై ఆధారపడే పేద కుటుంబాలు, మధ్యతరగతి ప్రజలు కుటుంబ ఖర్చులను నిర్వహించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కొంతమంది వ్యాపారులు సరుకులను గోదాముల్లో అక్రమంగా నిల్వ ఉంచుతూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసి, మార్కెట్లో ధరలను నియంత్రించేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలి

నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తీసుకురావడానికి సంబంధిత అధికారులు మార్కెట్లు, గోదాముల్లో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ కోరింది. లీగల్ మెట్రాలజీ, రవాణా శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, అక్రమ నిల్వలు, అధిక ధరల వసూళ్లపై చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రజలకు తక్కువ ధరలకే నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా రైతుబజార్లు, ప్రభుత్వ విక్రయ కేంద్రాల ద్వారా సరుకుల సరఫరాను పెంచాలని కోరింది. ప్రతి దుకాణంలో ధరల పట్టికలు స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, బ్లాక్ మార్కెటింగ్‌పై నిఘా పెంచాలని డిమాండ్ చేసింది.

స్పందించకపోతే ఆందోళనలు చేపడతాం

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని చెరుకు శ్రీనివాస్ కోరారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణమే స్పందించి ధరల నియంత్రణకు చర్యలు తీసుకోకపోతే సామాన్య ప్రజల పక్షాన వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

తెలంగాణలో తీవ్ర పశుగ్రాస కొరత

-రూ.120 నుంచి రూ.160కు పెరిగిన గడ్డి కట్ట ధర.. పాడి రైతుల్లో ఆందోళన

సూర్యాపేట । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



తెలంగాణ రాష్ట్రంలో పశుగ్రాస కొరత తీవ్రరూపం దాల్చుతోంది. వర్షాభావ పరిస్థితులు, వరి సాగు విస్తీర్ణం తగ్గడం వంటి కారణాలతో పశువులకు అవసరమైన మేత లభ్యత తగ్గిపోయింది. దీంతో జనగామ, వరంగల్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం సహా పలు జిల్లాల్లో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,680 గ్రామాల్లో 73.54 లక్షల పశువుల మేత అవసరాలపై ఈ కొరత ప్రభావం చూపుతున్నట్లు సమాచారం. గత ఏడాది రూ.120గా ఉన్న గడ్డి కట్ట ధర ప్రస్తుతం రూ.160కు చేరడంతో పశుపోషణ ఖర్చులు పెరిగిపోయాయి. ఇప్పటికే పశువుల దాణా, నిర్వహణ ఖర్చులతో సతమతమవుతున్న రైతులకు గడ్డి ధరల పెరుగుదల మరింత భారంగా మారింది.

నీటి కొరతతో గడ్డి సాగుకు ఆటంకం


పశుగ్రాస కొరతను అధిగమించేందుకు పశుసంవర్ధక శాఖ గడ్డి విత్తనాలను అందిస్తున్నప్పటికీ, నీటి లభ్యత లేకపోవడంతో వాటిని సాగు చేయడం రైతులకు సవాలుగా మారింది. తగినంత నీరు అందుబాటులో లేకపోవడం వల్ల పశుగ్రాస పంటల సాగు ఆశించిన స్థాయిలో సాగడం లేదు.

వేసవిలో మరింత తీవ్రం కానున్న సమస్య

ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న వేసవిలో పశుగ్రాస కొరత మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. పశువులకు సరిపడా మేత అందకపోతే పాల ఉత్పత్తిపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రభుత్వం పశుగ్రాస సాగును ప్రోత్సహించడంతో పాటు, నీటి వసతి కల్పన, ప్రత్యామ్నాయ మేత సరఫరా, పశుగ్రాస నిల్వల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

ప్రజావాణి కార్యక్రమంలోనే సమస్యలు పరిష్కారం

ముధోల్:28 సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)



ప్రజావాణి కార్యక్రమంలోనే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ముధోల్ ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. సోమవారం మం డల పరిషత్తు కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో లబ్ధిదారులు నుండి ఆయా శాఖల అధికా రులు హాజరై అర్జీలను స్వీక రించారు.దీంతో మండల కేంద్రంతో పాటు మండలం లోని నెలకొన్న భూ సమస్య లు, పింఛన్లు, ఇళ్ల స్థలా లు, పారిశుద్ధ్యం, తాగునీ రు, విద్యుత్ తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమ ర్పించారు. ప్రజలు రాతపూ ర్వకంగా సమస్యలపై ఫిర్యా దు చేసినట్లయితే పరిశీలిం చి పరిష్కరించడం జరుగు తుందని ఎంపీడీవో పేర్కొ న్నారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్య క్రమాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్ర మంలో ఆయా శాఖల అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామం సర్పంచ్ గోగు రాజయ్య సర్వే నెంబర్ 390 మట్టి తవ్వకాలు రవణాకు సంబంధించి అనుమతులు లీజు పరిమితి అంశాలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని



ఫిర్యాదు సమర్పించగా ఏడి మైన్స్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన గుర్రం రామస్వామి సర్వేనెంబర్ 83,83/సి1, 83/సి3 లో తనకు వ్యవసాయ భూమి ఎకరం 35 గుంటలు ఉందని, తనకు పాస్ పుస్తకం ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ శ్రీరాంపూర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూరు గ్రామానికి చెందిన చింతల చుక్కమ్మ తన పేరు మీద ఉన్న ఇంట్లోని ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని దొంగ పట్టా చేయించుకోవడానికి చూస్తున్న గుజ్జుల నారాయణరెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ సుల్తానాబాద్ కు. రాస్తూ విచారించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన మామిడి రామ్ కి గృహ జ్యోతి పథకం తన కుటుంబానికి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా శ్రీరాంపూర్ ఎంపీడీవో కు రాస్తూ పరిశీలించి అర్హత ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో బి. ప్రకాష్ సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

యువతకు నైపుణ్య శిక్షణతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం







-పెద్దపల్లి నియోజకవర్గంలో విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.70 కోట్లు ఖర్చు

-టాస్క్ కేంద్రం ద్వారా గత ఏడాదిన్నరలో 2,600 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు

-ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు, పరీక్షా ఫలితాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

-విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.27 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదుల రెనోవేషన్ పనులను, రూ.25 లక్షలతో ఏర్పాటు చేసిన టాస్క్ ప్రాంతీయ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

జిల్లాలోని యువతకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించి, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు అన్నారు. సోమవారం పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.27 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదుల రెనోవేషన్ పనులను, రూ.25 లక్షలతో ఏర్పాటు చేసిన టాస్క్ ప్రాంతీయ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు మాట్లాడుతూ, జిల్లాలోని యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లిలో టాస్క్ ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన అనేక మంది యువత ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. టాస్క్ కేంద్రం ద్వారా ఇప్పటివరకు కల్పించిన ఉద్యోగ అవకాశాలు, సాధించిన పురోగతికి సంబంధించిన వివరాలతో వారం రోజుల్లో శ్వేతపత్రం విడుదల చేస్తామని వెల్లడించారు.

విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.70 కోట్లు

పెద్దపల్లి నియోజకవర్గంలో విద్యారంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.70 కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. పాఠశాలల పునరుద్ధరణ, అదనపు తరగతి గదుల నిర్మాణం తదితర పనులు చేపడుతున్నామని, పెద్దపల్లి మండలంలోనే సుమారు రూ.14 కోట్లు ఖర్చు చేశామని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, పిల్లలను ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించడంపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని తెలిపారు.ఈ విద్యా సంవత్సరంలో పెద్దపల్లి మండలంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 600 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించినట్లు తెలిపారు.



గతంలో పెద్దపల్లి జిల్లా విద్యా ఫలితాల్లో 32వ స్థానంలో ఉండగా, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన చర్యల ఫలితంగా ప్రస్తుతం 8వ స్థానానికి చేరుకుందని వివరించారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, లెక్చరర్లు విద్యాబోధన అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా సుమారు రూ.800 కోట్ల వ్యయంతో అల్పాహార పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. హరే రామ ట్రస్ట్ సహకారంతో అమలవుతున్న ఈ పథకం పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు దోహదపడుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జూనియర్ కళాశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకమని, ఈ సమయంలో అనేక ఆలోచనలు, ఆకర్షణల వల్ల చదువుపై దృష్టి మరలే అవకాశం ఉంటుందని అన్నారు. అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. విద్యతో పాటు క్రమశిక్షణ కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ప్రస్తుతం విద్యార్థులకు చదువుకునేందుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయని, విద్యార్థి దశలో సమయాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఇప్పటి నుంచే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు.విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరుకుని సమాజానికి సేవ చేయాలని, తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి సాధించే విజయంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, జిల్లా గర్వపడే స్థాయికి చేరుకోవాలన్నారు.కళాశాలల్లో విద్యార్థులహాజరును కఠినంగా పర్యవేక్షించాలని, హాజరు నిబంధనలు పాటించని విద్యార్థులను పరీక్షలకు అనుమతించకూడదని సూచించారు. ఈ విషయంలో రాజకీయ నాయకుల నుంచి ఎలాంటి ఒత్తిళ్లు ఉండవని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రుల సేవల్లో గణనీయమైన మార్పు

గత మూడేళ్లలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయమైన మార్పులు వచ్చాయని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇటీవల పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి నాలుగు అవార్డులు లభించాయని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్ అద్దె ద్వారా వచ్చే ఆదాయం నేరుగా కళాశాలకు చేరేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రుల వద్ద ఉన్న షట్టర్లను అద్దెకు ఇచ్చి వచ్చే ఆదాయాన్ని ఆసుపత్రుల అవసరాలకు వినియోగించేలా చూస్తున్నామని వివరించారు. పేద ప్రజలు విద్య, వైద్య సేవల కోసం ఇబ్బందులు పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, విద్యారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పరీక్షా ఫలితాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రతి విద్యాసంస్థ విద్యా ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీపడేలా అవసరమైన నైపుణ్యాలను సంపాదించే విధంగా విద్యాబోధన అందించాలని సూచించారు.ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు టాస్క్ కేంద్రం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో టాస్క్ కేంద్రం ద్వారా గత ఏడాదిన్నర కాలంలో సుమారు 2,600 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని వివరించారు. ఉద్యోగాలు కల్పించడంతోనే తమ బాధ్యత ముగిసిపోదని, ఉద్యోగాల్లో చేరిన యువతకు మూడు నెలల పాటు నిరంతరం ఫాలోఅప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. వారు ఉద్యోగాల్లో కొనసాగుతున్నారా, సక్రమంగా వేతనాలు అందుతున్నాయా అనే అంశాలను పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు మహిళలు ఇంటి నుంచే పని చేసుకుంటూ ఆదాయం సంపాదించేలా అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు కూడా జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంచేందుకు టాస్క్ కేంద్రం దోహదపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.కల్పన, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, అధ్యాపకులు తదితరులు, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సమష్టిగా కృషి చేయాలి

-దమ్మపేటలో పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



తెలంగాణ పత్రిక దమ్మపేట, అక్టోబర్ 26

పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని సోమవారం దమ్మపేట మండలంలో ఆయన పరిశీలించారు. బాలరాజుగూడెం, జగ్గారం, అంకంపాలెం, పట్వారిగూడెం, పార్కలగండి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాలను సందర్శించి నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని సూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని, గ్రామాలవారీగా విస్తృత అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితోనే ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్, సీనియర్ నాయకుడు వాసం శ్రీనివాసరావు, సర్పంచులు కుర్సం శ్రీనివాసరావు, వంకా జానకిరాముడు, మోకాళ్ల గురుమూర్తి, మడకం గంగరాజు, కూరం అర్జున్‌రావు, కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ నాగేశ్వరరావు, కోర్సా సాగర్‌తో పాటు పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదలకు వరం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్




జగిత్యాల, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణం 14 వ వార్డుకు చెందిన గజ్జెల అపర్ణకు రూ.1.89 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. అవసరమైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి కౌన్సిలర్ బొల్లారపు స్వప్నగిరిధర్ ఆకుల తిరుపతి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడలని పోలీస్ అధికారులకు

- ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశం

జగిత్యాల అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే "గ్రీవెన్స్ డే" లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదుల పై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

"ఓట్ బచావో దేస్ బచావో" కార్యక్రమం విజయవంతం చేయాలి - ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):

ఢిల్లీ లో నవంబర్ 1వ తేదీ న జరుగబోవు కార్యక్రమం సన్నాహక సమావేశం కార్యక్రమానికి విచ్చేసిన ఏఐసీసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి శరత్ జీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లతో కలిసి జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం చేయడానికి ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ నుండి అధిక సంఖ్యలో ఢిల్లీ వెల్లాలని రామ్ లీలా మైధానంలో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ప్రియాంక గాంధీలు పాల్గొంటారని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనీ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ ఎఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి గట్టు సతీష్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జెల్ల రవీందర్ ప్రధాన కార్యదర్శి కూసరి అనిల్ పులి రాజానర్సింహ పీసీసీ సేవాదళ్ సెక్రటరీ ముకేష్ ఖన్నా ఎస్సి సెల్ అధ్యక్షుడు దుమాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా మీ ప్రమాణం యాప్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలి..


-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 26

జయశంకర్ భూపాలపల్లి సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం మీ ప్రమాణం యాప్‌లో నమోదుపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు కేవలం 19 శాఖల అధికారులు మాత్రమే మీ ప్రమాణం యాప్‌లో నమోదు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కూడా ఎలాంటి జాప్యం చేయకుండా యాప్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. మీ ప్రమాణం యాప్ ద్వారా హాజరు నమోదును పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. కాబట్టి జిల్లాలోని అన్ని శాఖలు ఈ ప్రక్రియను ప్రాధాన్యతగా తీసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మీ ప్రమాణం యాప్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు, సలహాలు లేదా సూచనలు ఉంటే జిల్లా నోడల్ అధికారి, ఈడీఎం శ్రీకాంత్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఈడీఎం శ్రీకాంత్ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పొలంలోకి వెళ్లే దారిలో కంచె వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు



జగిత్యాల, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):



పొలంలోకి వెళ్లే దారిలో కంచె వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మల్యాల మండలం మానాల గ్రామానికి చెందిన బల్మూరి విద్యాసాగర్ రావు సోమవారం జగిత్యాల కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సోదరులమైన మా మధ్య గతంలోనే పంపకాలు జరిగాయని మూడు ఎకరాల పొలంకు వెళ్లేందుకు గాను 15 ఫీట్ల దారి ఉందని ఫిర్యాదులో వివరించారు. అయితే బల్మూరి వెంకట్, రాహుల్ లు పొలంలోకి వెళ్లకుండా కంచె వేయడమే కాకుండా రాళ్లను గోడలుగా పేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీలో పోలీస్ స్టేషన్లో ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడమే కాకుండ ఇతరుల చేత బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ ఎవరు మమ్మల్ని ఏమి చేయలేరని అంటున్నారని ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు తమకు న్యాయం చేయాలని బాధితుడు అధికారులను వేడుకుంటున్నాడు.

వేణుగోపాలస్వామి ఆలయ భూములను కాపాడాలి!

-దేవాలయ భూముల అన్యాక్రాంతంపై ప్రజావాణిలో ఫిర్యాదు
-ఆలయ భూములపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
-గోశాల భూముల పరిరక్షణకు ఉన్నతాధికారులు స్పందించాలి

పాలకుర్తి) తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నంసారయ్య:

తొర్రూరు పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటినిఅ పరిరక్షించేందుకు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గిరిజన సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్‌చార్జి జాటోత్ సురేష్ కోరారు. ఈ మేరకు సోమవారం తొర్రూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు అందజేశారు. గతంలోనూ ఈ విషయంపై ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆయన పేర్కొన్నారు. దేవాదాయ భూములపై తొర్రూరు



రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి, ఆలయ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. కొందరు వ్యక్తులు ఆలయ భూములను ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవాలను వెలికితీసి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గోశాల భూముల పరిరక్షణపై ఆందోళన

ఇదిలా ఉండగా, తొర్రూరులోని గోశాల భూముల పరిరక్షణపైనా స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. గోశాల కార్యనిర్వాహక అధ్యక్షుడు కర్ర అశోక్ రెడ్డిని ఈ విషయంపై వివరణ కోరగా, కొందరు వ్యక్తులు గోశాలలోకి ప్రవేశించి అనధికారికంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుని, తామే అధ్యక్షులమని ప్రకటించుకున్నారని ఆరోపించారు. గోశాల పేరుతో ఉన్న భూములు అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉందని, గోశాల పేరుతో విదేశాల నుంచి వచ్చే నిధుల దుర్వినియోగానికి కుట్రలు జరుగుతున్నాయనే అనుమానాలను పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. వేణుగోపాలస్వామి ఆలయ భూములతో పాటు గోశాలకు సంబంధించిన భూముల పరిరక్షణకు ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. తొర్రూరు పట్టణ ప్రముఖులు, వ్యాపారులు కూడా స్పందించి గోశాల పరిరక్షణకు సహకరించాలని కోరుతున్నారు. ఆలయ భూములు, గోశాల ఆస్తులకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

రామగిరి ఖిల్లా ట్రెక్కింగ్ చేసిన వంశీకృష్ణ



-యువతకు సవాల్.. గెలిచిన వారికి వన్‌ప్లస్ ఫోన్ గిఫ్ట్
-10 కిలోమీటర్లు కాలినడకన రామగిరి కిలా ఎక్కిన ఎంపీ వంశీ.
-ఏడు గేట్లు, రెండు సరస్సులు దాటి..నాలుగు గుట్టలు అధిరోహించి రాములవారి, శివాలయాల దర్శనం
-రామగిరి ఖిల్లాకు రోప్‌వే మంజూరు చేయించిన వంశీ పర్యాటక అభివృద్ధికి బాటలు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

చారిత్రక రామగిరి ఖిల్లాకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. రామగిరి ఖిల్లా అభివృద్ధి, పర్యాటక రంగం విస్తరణకు కృషి చేస్తున్న ఎంపీ.. సోమవారం రామగిరి ప్రాంతంలో సుమారు 10 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి, ఖిల్లా పూర్తి ప్రాంతాన్ని సందర్శించారు.ఏడు గేట్లు దాటి, రెండు సరస్సులను అధిగమించి, నాలుగు గుట్టలను అధిరోహిస్తూ అత్యంత సాహసోపేతంగా ఖిల్లా పైభాగానికి చేరుకున్న ఎంపీ వంశీకృష్ణ అక్కడి శివాలయం, శ్రీరామచంద్ర స్వామి ఆలయాలను దర్శించుకుని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగిరి ఖిల్లాలోని చారిత్రక కట్టడాలు, పురాతన ఆలయాలు, ప్రకృతి అందాలను స్వయంగా పరిశీలించారు.

రామగిరి ఖిల్లాకు రోప్‌వే.పర్యాటక అభివృద్ధికి కొత్త దిశ!

రామగిరి ఖిల్లా పర్యాటక అభివృద్ధికి కీలకమైన రోప్‌వే ఏర్పాటుకు కేంద్ర స్థాయిలో కృషి చేసి నిధుల మంజూరుకు చొరవ తీసుకోవడం ద్వారా ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ ప్రాంత అభివృద్ధిపై తన నిబద్ధతను చాటుకున్నారు.రోప్‌వే అందుబాటులోకి వస్తే పర్యాటకులు ఖిల్లాను సందర్శించడం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు సైతం చారిత్రక ఖిల్లాను సులభంగా సందర్శించే అవకాశం కలుగుతుంది. దీంతో మంథని ప్రాంతానికి పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.

ట్రెక్కింగ్ చేసిన వంశీకృష్ణ.యువతకు సవాల్.

విజేతకు వన్‌ప్లస్ ఫోన్ గిఫ్ట్

రామగిరి ఖిల్లాలో సుమారు 10 కిలోమీటర్ల మేర



సాహసోపేతంగా ట్రెక్కింగ్ చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ యువతకు స్ఫూర్తినిస్తూ ట్రెక్కింగ్ సవాల్ విసిరారు. యువతలో సాహస క్రీడలు, ఫిట్‌నెస్ పట్ల ఆసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ సవాల్‌ను ముందుకు తీసుకువచ్చారు. ఈ సవాల్‌లో విజేతగా నిలిచిన వారికి వన్‌ప్లస్ ఫోన్‌ను బహుమతిగా అందించనున్నట్లు ప్రకటించారు.

చారిత్రక సంపదకు కొత్త వెలుగు.పర్యాటక అభివృద్ధికి కొత్త దారి


రామగిరి ఖిల్లా తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. ఇక్కడి పురాతన ఆలయాలు, కోట నిర్మాణాలు, ప్రకృతి అందాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. రాములవారి దర్శనం నుంచి ఖిల్లా పైభాగంలోని శివాలయం, శ్రీరామచంద్ర ఆలయాల సందర్శన వరకు సాగిన ఎంపీ పర్యటన రామగిరి ప్రాంత అభివృద్ధిపై ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనంగా నిలిచింది.రామగిరి ఖిల్లాకు ప్రపంచస్థాయి గుర్తింపు.. మంథని ప్రాంతానికి పర్యాటక వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముందుకు సాగుతున్నారు.

మైతాపూర్‌లో శ్రీగిరిగుట్టపై గిరి ప్రదక్షిణ

-మరో విజయవాడ లాగా పిలిచే శ్రీ కనకదుర్గ దేవి ఆలయం వద్ద ఘనంగా ప్రారంభం.

రాయికల్ మండల అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా లోని రాయికల్ మండలం లోని మహితాపూర్ గ్రామం లో శ్రీ గిరి గుట్ట పై న ఉన్న శ్రీ కనుక దుర్గ దేవి ఆలయం వద్ద ఈ రోజు పౌర్ణమి సోమవారం రోజున ఉదయం ఆరు గంటలముప్పై నిముషాలకు ఆలయ ప్రధాన అర్చకులు క్యాసునూరి మఠం జగదేశ్వర శాస్త్రి మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా పాటలు పాడుతూ భజనలు చేస్తూ గిరి ప్రదక్షణ ప్రారంభం చేశారు. మైతాపూర్ లో ఉన్న కనుక దుర్గ దేవి ఆలయం మరో విజయవాడ లోని ఇంద్ర కిలాద్రి పై న ఉన్న కనుక దుర్గమ్మ వారి లాగా దర్శనం ఇచ్చే సాక్షతు విజయవాడ లాగే ఉన్న కనుక దుర్గ అమ్మవారి ఆలయం రోజు రోజుకు దినదిన అభివృద్ధి కొనసాగుతున్నదాని కోరిన కోర్కెలు తీర్చుకుంటూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా భక్తుల కు అందిస్తున్న దాని అంటున్నారు. గిరి ప్రదక్షణ అత్యంత విశిష్టమైన ఆధ్యాత్మిక సంబంధం ఉంది ఈ గిరి ప్రదక్షిణలో గ్రామస్తులు భక్తులు మూడు వందల కు పైగాపాల్గొని శ్రీ గిరి గుట్ట చుట్టూ ఒక కిలోమీటర్ వరకు ఉన్న గిరిప్రదక్షిణ పూర్తి చేశారు.అమ్మవారి సంబంధించిన భక్తి గీతాలు భజనలు చేసుకుంటూ మహిళలు మంగళహారతులతో పెద్ద ఎత్తున నీరాజనాలు పలుకుతూ గిరిప్రదక్షిణలో ఉల్లాసంగా పాల్గొన్నారు. సాధారణంగా ప్రతి పౌర్ణమి రోజున గిరిప్రదక్షిణ చేయడం అత్యంత శుభ ప్రధానంగా భావిస్తారు. శుభప్రదంగా భావిస్తారు పౌర్ణమి రోజున ఔషధ మొక్కలు గాలి సిద్దుల సంచారం వల్ల శరీరానికి మనసుకు ప్రశాంతత కలుగుతుందని నమ్మకం.. అరుణాచలంలో 14 కిలోమీటర్ల మీద గిరి ప్రదక్షిణలు చేస్తారు ఇక్కడ అష్ట లింగాల దర్శనం ఇక్కడ ప్రత్యేకత. ఆంధ్రప్రదేశ్లోని సింహాచలం శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం చుట్టూ లక్షలాది మంది భక్తులు వైభవంగా పౌర్ణమి రోజు గిరిప్రదక్షిణ చేస్తారు. శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా గిరిప్రదక్షిణ చేస్తారు. మన తెలంగాణలోని యాదగిరిగుట్ట మరి కొండగట్టులను పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణలు చేస్తారు. అదేవిధంగా జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం లోని మహితాపూర్ గ్రామంలో ఉన్న శ్రీగిరిగుట్టపై కనకదుర్గ దేవి ఆలయం చుట్టూ శ్రీగిరిగుట్ట కొండ చుట్టూ ఈరోజు



పౌర్ణమి సందర్భంగా ఘనంగా గిరిప్రదక్షిణను ప్రారంభం చేసుకున్న గ్రామస్తులు.ఈ కార్యక్రమం లోమాజీ జడ్పీటీసీ గోపి మాధవి,మాజీ ఎంపీటీసీ గోపి రాజరెడ్డి,ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివనితి రమ్య కిష్టయ్య వార్డు సభ్యులు బుస గంగ మల్లయ్య, అనుమల్ల రమ సత్యనారాయణ,నేమిళ్ల లత స్వామిరెడ్డి.కౌన్సిలర్ పురై శ్రీధర్.దొంగ లింగారెడ్డి కొల్ల విజయ కృష్ణ రెడ్డి. పాలడుగు సూర్యవ్వ సంజీవ రెడ్డి. డాక్టర్ లింగారెడ్డి గంప అనందం కొల్ల వేణు గోపాల్. రాజేశం బాలయ్య సతీష్ స్వామిరెడ్డి ఆనందం. చందు. జిల్లాల సుధాకర్. శివనందం అనిల్.లత, లావణ్య గ్రామస్తులు మూడు వందల భక్తులు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

శంభు దేవాలయ పునర్నిర్మాణానికి ముహూర్తం ఖరారు

-శృంగేరి జగద్గురువులు నిర్ణయించిన ముహూర్తంలో శ్రీకారం
-శృంగేరి పీఠంలో ప్రత్యేక శిలాన్యాసపూజ
-నవంబర్ 20న ఉదయం 9.30 గంటలకు పనుల ప్రారంభం

నంగునూరు, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక):

వెయ్యేళ్ల చరిత్ర.. ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీక.. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల శ్రీ శంభు దేవాలయానికి పునర్వైభవం తీసుకొచ్చే మహత్తర ఘట్టానికి ముహూర్తం ఖరారైంది. శృంగేరి జగద్గురువు శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారు నిర్ణయించిన శుభ ముహూర్తం మేరకు నవంబర్ 20న ఉదయం 9.30 గంటలకు ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ జనమంచి సీతారామ శర్మ ద్వివేది వెల్లడించారు. జగద్గురువుల ఆశీస్సులతో చేపట్టనున్న ఈ మహత్తర కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు తెలిపారు.

శృంగేరి పీఠంలో ప్రత్యేక పూజలు

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామివారి ఆశీస్సులతో, శ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారి సమక్షంలో కర్ణాటక రాష్ట్రంలోని శృంగేరి పీఠంలో లక్ష్మీ గణపతి పురశ్చరణ యాగాన్ని నిర్వహించినట్లు జనమంచి సీతారామ శర్మ ద్వివేది వివరించారు. దేవాలయ పునర్నిర్మాణం





విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పునర్నిర్మాణానికి సంబంధించిన శిలాన్యాసం కోసం జగద్గురువులు స్వయంగా శిలలను పూజించి అందించడంతో పాటు తమ ఆశీస్సులు అందించినట్లు తెలిపారు. జగద్గురువుల ఆశీస్సులతో ప్రారంభం కానున్న ఈ పునర్నిర్మాణ కార్యక్రమం పాలమాకుల గ్రామానికే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులకు ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్ఠమైనదని పేర్కొన్నారు.

వెయ్యేళ్ల చరిత్రకు పునర్వైభవం

వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శ్రీ శంభు దేవాలయం పునర్నిర్మాణంతో ప్రాచీన ఆధ్యాత్మిక వారసత్వాన్ని భావితరాలకు అందించే అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు. సిద్ధిపేట ప్రాంతంలో ఇంతటి ప్రాచీన దేవాలయం ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. దాని పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. దేవాలయ నిర్మాణం కేవలం ఒక కట్టడం నిర్మించడమే కాదన్నారు. సనాతన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షించే పవిత్ర కార్యక్రమమని వివరించారు. భక్తులు, దాతలు, గ్రామ ప్రజలు తమకు తోచిన విధంగా సహకరించి పునర్నిర్మాణ పనులను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

భక్తులు, దాతలు భాగస్వాములు కావాలి

శ్రీ శంభు దేవాలయ పునర్నిర్మాణానికి భక్తులు, దాతలు, ఆధ్యాత్మికవేత్తలు, గ్రామ ప్రజలు ముందుకు రావాలని జనమంచి సీతారామ శర్మ ద్వివేది పిలుపునిచ్చారు. అందరి సహకారంతో దేవాలయాన్ని పునర్వైభవం దిశగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర కార్యంలో భాగస్వాములై శ్రీ శంభు దేవుడి కృపతోపాటు శృంగేరి జగద్గురువుల ఆశీస్సులు పొందాలని కోరారు. నవంబర్ 20వ తేదీన ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానున్న పునర్నిర్మాణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు

-జాతీయ రహదారిపై బద్దిపడగలో సెంటర్ లైట్లు ఏర్పాటు చేయాలి
-నష్టపరిహారం ఇచ్చినా ప్రారంభం కాని రంగనాయక సాగర్ కాలువల పనులు

నంగునూరు, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక):

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన నంగునూరు మండల ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబంధించి ఏడు ఫిర్యాదులు అందాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామం మీదుగా వెళ్లే జాతీయ రహదారి 765డీజీపై సెంటర్ లైట్లు ఏర్పాటు చేయాలని, రంగనాయక సాగర్ కాలువల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని బాధితులు అధికారులను కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారులు విజ్ఞప్తి చేశారు.

జాతీయ రహదారిపై లైట్లు ఏర్పాటు చేయాలి

బద్దిపడగ గ్రామంలోని జాతీయ రహదారి 765డీజీపై సెంటర్ లైట్లు ఏర్పాటు చేయాలని ఊరతాండకు చెందిన సాయి నాయక్ ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. రహదారిపై తగిన లైటింగ్ సదుపాయం లేకపోవడంతో రాత్రివేళల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు





స్పందించి రహదారిపై సెంటర్ లైట్లు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నష్టపరిహారం ఇచ్చినా ప్రారంభం కాని కాలువ పనులు

రంగనాయక సాగర్ కాలువల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని ఊరతాండకు చెందిన గుగులోతు మహేశ్ అధికారులను కోరారు. ఈ మేరకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాలువల నిర్మాణం కోసం భూములు సేకరించి రైతులకు నష్టపరిహారం అందించినప్పటికీ, ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభించక పోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పనులు ఆలస్యం కావడంతో సాగునీటి సదుపాయంపై ఆధారపడిన రైతులకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న కాలువల నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి, రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శాఖల వారీగా ఫిర్యాదుల వివరాలు

నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ఏడు ఫిర్యాదులు అందినట్లు తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. శాఖల వారీగా ఆర్‌అండ్‌బీ శాఖకు ఒకటి, ఎంపీడీవో కార్యాలయానికి మూడు, హౌసింగ్ శాఖకు ఒకటి, తహసీల్దార్ కార్యాలయానికి ఒకటి, విద్యుత్ శాఖకు ఒక ఫిర్యాదు అందినట్లు వివరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని, అందిన ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.

నీటి సంరక్షణకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు


-ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
-సంతోష్‌నగర్‌లో ఇంకుడు గుంతల ఏర్పాటుపై అవగాహన

నంగునూరు, అక్టోబరు 26(తెలంగాణ పత్రిక):

భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యను నివారించి, భూగర్భ జలమట్టాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సంతోష్‌నగర్ గ్రామ సర్పంచ్ సరోజన, పంచాయతీ కార్యదర్శి లలిత సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో వర్షపాతం, నీటి లభ్యతలో ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా నంగునూరు మండలం సంతోష్ నగర్ లో సోమవారం వారి ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటుకు సంబంధించిన కార్యక్రమాన్ని చేపట్టారు.

వర్షపు నీటిని ఒడిసిపడితేనే భూగర్భ జలాల పెంపు

వర్షపు నీరు వృథాగా ప్రవహించి బయటకు వెళ్లిపోకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్, కార్యదర్శి సూచించారు. ప్రతి ఇంటి ఆవరణలో అనువైన ప్రదేశాన్ని గుర్తించి ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి చేర్చవచ్చని వివరించారు. దీనివల్ల భూగర్భ జలమట్టాలు పెరగడంతో పాటు బావులు, బోరు బావుల్లో నీటి లభ్యత మెరుగుపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.



నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత

నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వనరని చెప్పారు. దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని వారు తెలిపారు. పెరుగుతున్న నీటి అవసరాలకు అనుగుణంగా నీటిని పొదుపుగా వినియోగించుకుని వర్షపు నీటిని సంరక్షించుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. ఇళ్లపై పడే వర్షపు నీటిని పైపుల ద్వారా ఇంకుడు గుంతల్లోకి మళ్లించడం, అవసరం లేని నీటి వృథాను అరికట్టడం వంటి చర్యలను ప్రతి కుటుంబం అలవర్చుకోవాలని సూచించారు.

ప్రజల భాగస్వామ్యంతో నీటి భద్రత

నీటి సంరక్షణ చర్యలు ప్రభుత్వ శాఖలకే పరిమితం కాకుండా ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమంలా సాగాలని సర్పంచ్ సరోజన, కార్యదర్శి లలిత ఆకాంక్షించారు. గ్రామంలోని ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ముందుకు రావాలని కోరారు. ప్రస్తుత అవసరాలను తీర్చుకుని భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా చూడాలంటే వర్షపు నీటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించి, వేసవిలో తలెత్తే నీటి సమస్యలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఇంకుడు గుంతల ఏర్పాటుకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



తానూర్: 26అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలు సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు రామాయణ మహా కావ్యాన్ని రచించి సమాజానికి ధర్మ మార్గాన్ని బోధించిన వాల్మీకి మహర్షి సేవలను వక్తలు కొనియాడారు ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సంఘం సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు నారాయణ కళాశాల విద్యార్థి ఎంపిక



కరీంనగర్ అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక :

నిర్మల్ జిల్లాలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఈ నెల 31 నుంచి నవంబర్ 2 వరకు జరుగనున్న 12వ రాష్ట్ర స్థాయి జూనియర్స్ బాలికల సాఫ్ట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె భరత్ తెలిపారు. ఇటీవల కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థిని బింగి మన్విత అద్వితీయ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మన్వితను కళాశాల డీన్ కె రమేశ్ రెడ్డి అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. మన్వితను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది అభినందించారు.

శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:



సిరిసిల్ల పట్టణంలో, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎస్పీ తీర్థప్రసాదాలు అందజేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సాయంత్రం నిర్వహించే రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు.భక్తుల రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తూ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

శ్రీవాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం.



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు.పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, బోయవాణిగా జీవితం గడిపి, సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. కృషి,నిబద్ధత ఉంటే మనుషులు ఋషులవుతారు, మహాపురుషులవుతారు... దీనికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్.ఐ కు మధుకర్, రమేష్, సి.ఐ రవి సిబ్బంది పాల్గొన్నారు.

యాదవ మహాసభ మండల అధ్యక్షునిగా ఓరుపుల రాములు ఎన్నిక



ఇల్లంతకుంట, అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

అఖిల భారత యాదవ మహాసభ ఇల్లంతకుంట మండల అధ్యక్షునిగా ఓరుపుల రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఏ.టి. యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓరుపుల రాములు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఏ.టి. యాదవ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.నూతన కార్యవర్గం: గౌరవ అధ్యక్షులు మల్యాల మల్లేశం, ఉపాధ్యక్షులు రంజాన్ యాదవ్, పయ్యావుల బాలరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లావేని అజయ్, కార్యదర్శి జుర్ర రాజయ్య, సంయుక్త కార్యదర్శి బండి శ్రీధర్, కోశాధికారి రాజశేఖర్, సలహాదారులు కేశవేణి శ్రీనివాస్, పెద్దిరాజు, నక్క రవి. కార్యవర్గ సభ్యులు: నక్క ఎల్లయ్య, దొరగొల్ల కొమరయ్య, దుగ్గాని కుంటయ్య, జక్కుల మహేష్, తూముల మహేష్, పయ్యావుల కనకయ్య, వంగ తిరుపతి, మెడకొక్కుల దేవరాజు, నరిగ శ్రీనివాస్, నక్క మల్లేశం, దారవేణి ఎల్లయ్య.ఈ సందర్భంగా ఏ.టి. యాదవ్ మాట్లాడుతూ మండలంలో యాదవుల అభివృద్ధికి, ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో యాదవులు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓగులాపూర్ మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి మల్లయ్య, మందటి మల్లయ్య, పత్రి అంజయ్య, ఎం. దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

RSP ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం



కల్వకుర్తి అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆర్ఎస్పీ ఫౌండేషన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు అవగాహన మరియు ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు,మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు, కుడుముల మనోహర్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు,మండల మాజీ కోఆప్షన్ రుక్మొద్దీన్, BRSV రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్, ఉపసర్పంచ్ భీం,RSP ఫౌండేషన్ సభ్యులు అశ్విన్,చందు, కిరణ్, రాము,దీ=నా పార్టీ నాయకులు సురేష్ గౌడ్, బీమ్లా నాయక్,శ్రీరామ్, పూరి రమేష్,హనుమంతు తదితలు పాల్గొన్నారు.

జాబితాపూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం





-20 లక్షల నిధులతో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని గ్రామ పంచాయతీ భవనాలు ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరుతో పేద ప్రజల సొంతింటి కల సాకారం అవుతుంది అన్నారు. ఎల్ నీ నో సూపర్ ఎల్ నీ నో గా మారబోతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండి కరెంట్ నీరు పొదుపుగా వాడాలని అన్నారు. రైతులు ఆరుతడి పంటలు సాగు వైపు ఆలోచన చేయాలని సూచించారు. రైతుల పంట ఉత్పత్తుల అమ్మకం ప్రక్రియలో కరెంట్ విషయంలో సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొనుశెట్టి మహేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు ఉప సర్పంచ్ లక్ష్మణ్ ఎంపీడీఓ రమాదేవి తహసీల్దార్ హకీం ఎంపీఓ రవి బాబు ఏఈ విజయ్ మాజీ సర్పంచ్ బాల ముకుందం తదితరులు పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది





జగిత్యాల, రూరల్ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):

పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో వాల్మీకి బోయ సంఘంలో వాల్మీకి చిత్ర పటానికి పూల వేసి ఘన నివాళులు అర్పించి నియోజకవర్గ ప్రజలందరికీ వాల్మీకి జయంతి సందర్భంగా డాక్టర్ సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని వాల్మీకి కీర్తిప్రతిష్టల్ని ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతమని సామాన్య ప్రజలకు రామాయణం అర్థమయ్యే విధంగా రామాయణాన్ని రచించిన వాల్మీకిని అందరు గుర్తుంచుకోవాలని కోరారు. మన ధర్మాన్ని మనం కాపాడుకోవాలని ఇతర మతాలను గౌరవించాలని అన్నారు. బ్రిటిష్ వారి హయాంలో మన సంస్కృతి సంప్రదాయాలు గ్రంథాలు కనుమరుగు చేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. గ్రామంలో వాల్మీకి ఆలయ నిర్మాణం కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. గ్రామానికి చెందిన మండల దేవయ్య మెదడు నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండగా చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతూ ఉండగా స్తానిక నాయకులు దేవయ్య ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి నీ మంజూరు చేయించి అంతర్గామ లో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నోముల రమ్య శేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ బాలు గౌడ్ మాజీ సర్పంచులు నక్కల రవీందర్ రెడ్డి బోనగిరి నారాయణ బోయ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్ యాదవ ముదిరాజ్ సంఘాలకు వంట సామాగ్రి అందజేత



-25000/- వేల విలువైన వంట సామాగ్రి అందించిన మాజీ జెడ్పీటీసీ పద్మ నరసింహ

కల్వకుర్తి అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ పద్మ నరసింహ రాంపూర్ గ్రామానికి చెందిన యాదవ సంఘం, ముదిరాజ్ సంఘాలకు సుమారు రూ.25000/- వేల విలువైన వంట సామాగ్రిని మరియు సిలిండర్లు అందజేశారు. సంఘాల అవసరాలను గుర్తించి వంట సామాగ్రిని అందించడం పట్ల ఆయా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో కుల సంఘాల అభివృద్ధికి, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ వంట సామాగ్రి సంఘాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం, ముదిరాజ్ సంఘాల సభ్యులు పద్మ నరసింహ కుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ , వార్డు సభ్యులు కటికెల మధు యాదవ్ ,మాజీ ఎంపిటిసి కటికల యాదయ్య రాంపూర్ చెరువు జనరల్ సెక్రెటరీ చిలుకం శేఖర్ , మాజీ టెంపుల్ చైర్మన్ మొక్తాల రాఘవేందర్ గౌడ్, ముదిరాజ్ యువ నాయకులు: చప్పిడి శేఖర్ రొయ్యల మహేష్ రొయ్యల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి జానపద నృత్య పోటీలకు ఆహ్వానం..



-ఎంఈ వో లింగాల కుమారస్వామి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 26

సమగ్ర శిక్షా, పాపులేషన్ ఎడ్యుకేషన్ సెల్ (పి ఈ సి) ఎస్ సి ఈ ఆర్ టి తెలంగాణ ఆదేశాల మేరకు 2026-27 విద్యా సంవత్సరంలో భాగంగా 8 మరియు 9వ తరగతుల విద్యార్థులకు మండల స్థాయి జానపద నృత్య పోటీలు (ఫోక్ డాన్స్ కాంపిటేషన్) నిర్వహించనున్నట్లు మొగుళ్ళపల్లి మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 28 ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విజేతలు జెడ్ పి హెచ్ ఎస్ భూపాలపల్లిలో 30-10-2026 న జరుగు జిల్లా స్థాయి పోటీలకు అర్హులన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులను సకాలంలో మండల కేంద్రానికి వంపి పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఈ నియమాలు : బృందంలో (4 లేదా 6 మంది విద్యార్థులు), ప్రదర్శన వ్యవధి (5-6 నిమిషాలు), ఎస్ సి ఈ ఆర్ టి నిర్దేశించిన ఇతివృత్తాలలో పర్యావరణ పరిరక్షణ; ఆరోగ్యకరమైన జీవనం; భావోద్వేగ శ్రేయస్సు మరియు మానసిక ఆరోగ్యం; పరస్పర సంబంధాలు; విలువలు మరియు బాధ్యతాయుత పౌరసత్వం; లింగ సమానత్వం పోషణ, ఆరోగ్యం మరియు పారిశుధ్యం మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ మరియు నిర్వహణ ఆరోగ్యకరమైన జీవనశైలి; పునరుత్పత్తి ఆరోగ్యం మరియు హెచ్ఐవి నివారణ; హింస మరియు గాయాల నుండి భద్రత; మరియు ఇంటర్నెట్, గాడ్జెట్లు మరియు మీడియా యొక్క సురక్షిత వినియోగం ఉన్నాయి.దుస్తులు మరియు ఇతర పరిమితులకు సంబంధించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన పేర్కొన్నారు.

అనుమతి ఇవ్వండని ప్రజావాణిలో కుటుంబ సభ్యుల వినతి



జగిత్యాల, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):

తనకు న్యాయం జరగడం లేదని కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకునేందుకు అనుమతినివ్వాలని కోరుతూ మెట్‌పల్లికి చెందిన మ్యాడ గోవర్ధన్ తన భార్యా పిల్లలతో కలిసి ప్రజావాణిని లో తన ఆవేదనను అధికారుల ముందు వెళ్లగక్కాడు. మెట్పల్లి - వెల్లుల్ల రోడ్డులో 2021లో 4 గురు భాగస్వాములు గా తనకు చెందిన షెట్టర్ లో మెడికల్ షాప్ ఏర్పాటు చేసినట్లు గోవర్ధన్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఒప్పందం ప్రకారం ఐదేళ్ల గడువు ముగిసి రెండు నెలలు గడుస్తున్నా షాపును తనకు తిరిగి అప్పగించడం లేదని ఆరోపించాడు. తన భాగస్వామి సంతోష్ ను షాపు అప్పగించాలని కోరితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని దీంతో షాపు వద్దకు వెళ్లేందుకు కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ ప్రచారం

- కాంగ్రెస్ హామీలతో నిరుద్యోగులకు నిరాశే
మిగిలింది: గండు రామకృష్ణ

ఆత్మకూరు, దామెర: అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక):





వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో దామెర మండలం పసరగొండ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం, ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ దామెర మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ (రాము) మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఏడాదిలోపు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని, పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్లు సైతం సకాలంలో అందించలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గజ్జి రాజు, ప్రధాన కార్యదర్శి మేడిపెల్లి కుమారస్వామి, పట్టభద్రుల నమోదు ఇన్‌చార్జి శనిగరం సంజీవ, మండల క్లస్టర్ నాయకులు పైండ్ల శ్రీనివాస్, గజ్జి సుధాకర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు జన్ను సుమన్, చెక్క సుధాకర్, అమ్మ కుమారస్వామి, మేడిపెల్లి పరమేష్, కొమ్ము రాజు, దామెర కర్నేలు, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):





ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని సంబంధిత సమస్యల పై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండ ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ డిఆర్ఓ కె.వై ప్రసాద్ ఆర్డీవో లు మధుసూదన్ జీవాకర్ రెడ్డి జిల్లా వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి మండల కేంద్రం లో టీఆర్పీ పార్టీ జెండా గద్దె ఆవిష్కరణ చేసిన రవి పటేల్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 26



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) జెండా గద్దెను జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, తెలంగాణలోని ప్రతి గ్రామంలో టీఆర్పీ జెండా ఎగురవేసి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజకీయ రాజ్యాధికారం సాధించే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని అన్నారు. బహుజన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఆధిపత్య రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు. మొగుళ్లపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో టీఆర్పీ జెండా గద్దెలు ఏర్పాటు చేసి, గ్రామ కమిటీలను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఐక్యంగా ముందుకు సాగి, టీఆర్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీ రాజ్యాధికార సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార పాదయాత్ర భూపాలపల్లి జిల్లాకు చేరుకునే సమయానికి ప్రతి గ్రామంలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి, జెండా గద్దెలను నిర్మించి, పాదయాత్రకు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉంటామని రవి పటేల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా బహుజనులను ఐక్యం చేసి, పాదయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనేలా కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. బహుజనులకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం, రాజ్యాధికారం లభించే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గండు కరుణాకర్, పింగిడి శంకరయ్య, జినుకల శ్రీను, మామిడి శ్రీకాంత్, సామల చంద్రశేఖర్, మడే సంతోష్, వైద్య లక్ష్మణ్, మొగుళ్లపల్లి మండల నాయకులు గుణికంటి విష్ణు, ఇటుకల ప్రకాష్, రాజేందర్, లక్ష్మణ్, ఇటుకల రాధిక, రవికుమార్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-అన్ని శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

జయశంకర్‌భూపాలపల్లిజిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 26:

జయశంకర్ భూపాలపల్లి సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 70 దరఖాస్తులు ప్రజల నుండి అందినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణిలో దరఖాస్తులు అందచేస్తున్నారని తెలిపారు. అర్జీలను అధికారులు పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా, అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా వారంలోగా చర్యలు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీలపై తీసుకున్న చర్యలు, పరిష్కార స్వభావాన్ని ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్ అందజేత

-16 మందికి రూ.2,50,000 చొప్పున బాండ్లను పంపిణీ చేసిన
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 16 మంది కులాంతర వివాహం చేసుకోగా, ప్రభుత్వ ప్రోత్సాహక కోసం ఎస్సీ సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సీ సంక్షేమ శాఖ నుంచి ఒక్కో జంటకు మంజూరు అయిన రూ. 2,50,000 విలువైన ఫిక్స్డ్ బాండ్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఓదెల తహసీల్దార్‌గా మహ్మద్ షఫీ బాధ్యతల స్వీకరణ




తెలంగాణ పత్రిక అక్టోబర్ 26

ఓదెల మండల తహసిల్దార్ గా విధులు నిర్వహించిన ట్రైన్ డిప్యూటీ కలెక్టర్ బానోత్. వనజ నాయక్ పెద్దపల్లి కలెక్టర్ ఆఫీస్ బదిలీపై వెళ్లారు అదే ఆఫీసుల డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ షఫీ ని నూతన తహసిల్దార్ గా అదనపు అప్పగించారు ఈ నేపథ్యంలో సోమవారం ఓదెల మండల నూతన తహసీల్దార్‌గా మహ్మద్ షఫీ బాధ్యతలు స్వీకరించారు. ఓదెల మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన నూతన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ షఫీ కి రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ షఫీ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ , ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా సేవలు అందిస్తానని పేర్కొన్నారు నూతన తహసీల్దార్ బాధ్యతల స్వీకరణతో మండల రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ ఎంపీ ఎస్ ఓ మల్లేష్ జూనియర్ అసిస్టెంట్ సాయి కృష్ణ తోపాటు వివిధ గ్రామాల జిపిఓలు కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామాల సర్పంచులు తహసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

నిరుపయోగంగా ఉన్న ఎస్సీ హాస్టల్ పునరుద్ధరణకు కలెక్టర్ ఆదేశాలు

-ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు బీజేపీ వినతి

పాలకుర్తి అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక):



జనగామ జిల్లా, పాలకుర్తి మండలం, గూడూరు గ్రామంలోని నిరుపయోగంగా ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ భవనాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ సోమవారం జనగామ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతిపత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. పేద విద్యార్థుల వసతి కోసం దాతలు ఉచితంగా అందించిన ఎకరం భూమిలో ప్రభుత్వం రూ.21 లక్షల వ్యయంతో నిర్మించిన హాస్టల్ భవనం నిరుపయోగంగా ఉండటం బాధాకరమని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్సీ బాలుర హాస్టల్ అద్దె భవనంలో కొనసాగుతుండగా, ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనం వినియోగంలో లేకపోవడం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని తెలిపారు. భవన స్థితిగతులను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కలెక్టర్ స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో హాస్టల్ సమస్య పరిష్కారంపై చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని రవి కుమార్ చెప్పారు.

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

వేములవాడ రూరల్, అక్టోబర్, 26, తెలంగాణ పత్రిక.



వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కె. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఆయన జీవితం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి బోధనలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ లు రవీందర్ రెడ్డి, మజీద్, కానిస్టేబుల్ లు వెంకటేష్, రాజశేఖర్, దేవరాజు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ పై భరోసా కోసమే ఓపెన్ హౌస్



ముధోల్: 21అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

పోలీస్ శాఖ పై భరోసా, అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సీస్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు,లోకేశ్వరం మండలంలోని అమేర్ కిడ్స్ అండ్ స్కాలర్షిప్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ ద్వారా బాలికలు, మహిళల రక్షణకై ఫోక్స్ చట్టం, షీ టీం, పోలీస్ అక్క, నారిశక్తి పోలీసుల గురించి తెలియజేశారు. పోలీసులు అంటే ప్రజల్లో భయాన్ని పోగొట్టి రక్షణయే నమ్మకం కల్పించడమే ముఖ్య ఉద్దేశమని విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్ లో కేసులు, ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేస్తారో వాటి గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రదీప్, జు బే ర్,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలించిన తీన్మార్ మల్లన్న

-రైతుతో ముచ్చటించి సాగు సమస్యలను అడిగి తెలుసుకున్న టీఆర్పీ చీఫ్



కల్వకుర్తి అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని తుర్కలపల్లి గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా పొలంలో ఉన్న పత్తి రైతును పలకరించి పంట సాగు పరిస్థితులపై ఆరా తీశారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పత్తి పంట దిగుబడి ఎలా ఉందని రైతును అడిగి తెలుసుకున్నారు. పంట సాగుకు ఇప్పటివరకు ఎంత పెట్టుబడి పెట్టారు? ఎకరాకు ఎంత దిగుబడి వస్తోంది? సాగుకు అవసరమైన విద్యుత్ సరఫరా ఎలా ఉంది? సాగునీరు సమృద్ధిగా అందుతోందా? తదితర అంశాలపై రైతుతో మాట్లాడారు. అలాగే పత్తి సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, పంట దిగుబడి పరిస్థితుల గురించి రైతును అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తూ రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు.



బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- సురక్షిత్ బచ్పన్ అభియాన్ బాలలపై లైంగిక నేరాల నిరోధానికి పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం ప్రారంభం
- పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,
- సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల .పి.లక్ష్మణాచారి

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:





బాలల రక్షణ బాలలపై లైంగిక నేరాలను నిరోధించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల.పి.లక్ష్మణాచారి అన్నారు.సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్, సిరిసిల్ల లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు.పి.నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "సురక్షిత్ బచ్పన్ అభియాన్" పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న పాఠశాల స్థాయి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ.. పిల్లలకు తమ హక్కుల గురించి, మంచి స్పర్శ--చెడు స్పర్శ గురించి, అపరిచితులు లేదా తెలిసిన వ్యక్తుల నుంచి ఎదురయ్యే ప్రమాదాల గురించి వయస్సుకు తగిన రీతిలో అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. పోక్సో చట్టంలోని నిబంధనలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాలలు విద్యాబోధనకు మాత్రమే పరిమితం కాకుండా, పిల్లల భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.సుష్మిత, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు పెంట శ్రీనివాస్, ఆడెపు వేణు, కళ్యాణి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రజావాణితో సమస్యల పరిష్కారం

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-163 అర్జీల రాక

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:



ప్రజావాణిలో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 163 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 05 దరఖాస్తులు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సద్వినియోగం చేసుకోవాలి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం మండల కేంద్రంగా కొమరం భీమ్ 86వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు

-ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను అమలు చేయాలని డిమాండ్

వెంకటాపురం.(నూగురు)అక్టోబర్26 :తెలంగాణ పత్రిక ::



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీమ్ 86వ వర్ధంతి పురస్కరించుకొని తుడుం దెబ్బ, తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలైన వాసం లక్ష్మయ్య. గొంది శేషగిరి జజ్జరి నారాయణమ్మ. పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తర్వాత ఆదివాసి సంఘ నాయకులు పూనెం రామచందర్రావు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగ గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం చంటి తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింత సోమరాజు తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసి హక్కుల కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు కొమరం భీమ్ అని ఆయన యొక్క సేవలను ఆదివాసి జాతి స్మరించుకోవాలి అలాగే ఆయన యొక్క పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ఆదివాసి యువత ఉద్యమించాలని వారు కోరారు ఏజెన్సీ ప్రాంతంలో 1/59 1/70 చట్టాలను మరియు పీసా చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందారని వారు విమర్శించారు. ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా ఆదివాసులకు కల్పించినటువంటి హక్కులను చట్టాలను ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో కొమరం భీమ్ వారసత్వాన్ని ఆదర్శంగా తీసుకొని పాలక ప్రభుత్వాలపై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భూమి పుత్ర ఆదివాసి సంఘం మండల కమిటీ ఉండం రామచంద్ర ప్రసాద్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూణెం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎలకం సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మిచ్చ సురేష్, ఆదివాసి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పాయం శశికుమార్, జిల్లా కార్యదర్శి పాయం కృష్ణ, పొడెం సురేష్, మడకం సంజయ్, తురుషరాజు, పూనమ్ సాయి, చరణ్, కోరం ప్రసాద్, మొర్రం జానకరావు, మనుబోతుల సురేష్, పంది మనోజ్, సురటి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

రైతుల 19 డిమాండ్ల పరిష్కారానికి తాహసిల్దార్ కు వినతి

-ఆత్మకూరును కరువు మండలంగా ప్రకటించాలి..

-రైతు సమస్యలు పరిష్కరించకుంటే సచివాలయ ముట్టడి

ఆత్మకూరు, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):



భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆత్మకూరు తహసీల్దార్‌కు 19 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఆత్మకూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేద రైతు కుటుంబాలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.45 వేల వరకు ఇస్తామన్న హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి, అవసరమైతే సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు జోగినపల్లి శ్రీరంగారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కె. సుబ్బారెడ్డి, పొలబోయిన మురళీధర్‌రావు, జోనల్ అధ్యక్షుడు లెక్కల జలంధర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు లెక్కల ప్రకాశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గూడూరు రంగారెడ్డి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

ఇసుక కొరతతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి - ప్రజావాణిలో వినతి

ఇల్లంతకుంట, అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలంలో ఇసుక కొరతతో ఇందిరమ్మ ఇళ్లతో పాటు అన్ని రకాల నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని, లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇల్లంతకుంట మండల అభివృద్ధి ఐక్య వేదిక కన్వీనర్ సావనపెల్లి రాకేష్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ప్రజలకు సులభంగా అందేలా రవాణా సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, మండల ట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు న్యాత అశోక్, ప్రదీప్ గౌడ్, ఎదిరే శ్రీనివాస్, పెద్దూరి సురేష్, కుర్ర వేణు, సావనపెల్లి పర్శరాములు, రఘు, నర్సింహ, లింగన్న, వినోద్, మధు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాయిపల్లికి చెందిన చల్లారం లక్ష్మి మృతి

-నివాళులు అర్పించిన ఎంపీ రఘునందన రావు

నంగునూరు, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చల్లారం కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిల మాతృమూర్తి చల్లారం లక్ష్మి (82) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు తిమ్మాయిపల్లిలోని ఆమె నివాసానికి చేరుకుని, లక్ష్మి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.





మనోధైర్యంతో ఉండాలని భరోసా ఇచ్చారు. అనంతరం లక్ష్మి అంతిమయాత్రలో, అంత్యక్రియల్లో పాల్గొని ఆమెకు తుది నివాళులర్పించారు. చల్లారం కృష్ణారెడ్డి ఎంపీ రఘునందన్ రావుకు సహాధ్యాయి కావడంతో, ఆయన కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తుంగ కనకయ్య, చౌదుచర్ల వెంకట్రాంరెడ్డి, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని లక్ష్మికి నివాళులర్పించారు.

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, అక్టోబర్, 26, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి సన్నిధిలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. పవిత్రమైన సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.ఉదయం నుంచే భక్తులు ఆలయ ప్రాంగణంలో తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అన్నపూజ, నిత్యకళ్యాణం, చండీహోమం, కుంకుమ పూజ, లింగార్చన తదితర విశేష పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా





ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయ డీఈవో ప్రతాప నవీన్ కుమార్ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. కోడె చెక్ పోస్ట్, బ్రేక్ దర్శనం, శీఘ్ర దర్శనం, ఉచిత దర్శన క్యూ లైన్లు, మరియు కోడెలు కట్టే ప్రదేశాలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు.భక్తుల దర్శనాలు వేగవంతంగా, ప్రశాంతంగా జరిగేలా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు మరియు ఎస్.పి.ఎఫ్ భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో రిజర్వేషన్లు ఉంటాయా ఎత్తేస్తారా

-రేవంత్ పాలనలో మూడేళ్లలో 1000 పాఠశాలు మూత పడ్డాయి

-మూడేళ్లలో కొత్తగా ఒక్క రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించలేదు ఒక్క అడ్మిషన్ ఇవ్వలేదు

-కెసిఆర్ పాలనలో 652 కొత్త గురుకుల పాఠశాలు జిల్లాకో వైద్య కళాశాల ఏర్పాటు

-బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి దావా సురేష్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు విద్యా వైద్యం అన్ని వర్గాల ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని జీవన్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం రెసిడెన్షియల్ స్కూల్స్ 261 గురుకులాలు ఉంటే కేసీఆర్ అదనంగా 652 గురుకులాలు మంజూరు చేశారని బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ కేవలం 19 ఉంటే అదనంగా 262 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు మైనారిటీ గురుకులాలు 12 ఉంటే 194 ఎస్సీ 134 ఉంటే అదనంగా 134 మంజూరు చేశారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 167040 మంది విద్యనభ్యస్తే కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో 4,17,280 మంది విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. కేసీఆర్ అదనంగా 652 రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తే విద్య శాఖకు ప్రాధాన్యత ఇస్తున్నానంటూ రేవంత్ రెడ్డి విద్యా శాఖ మంత్రిగా ఒక్క రెసిడెన్షియల్ కూడా ప్రారంభించలేదని అన్నారు. సింగరావుపేట లక్ష్మీపూర్ లో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్ కు భవనాలు




నిర్మించండని అన్ని రెసిడెన్షియల్ స్కూల్ లో రిజర్వేషన్ ప్రకారం అన్ని కులాల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ చల్గల్ వ్యవసాయ ప్రదర్శన క్షేత్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు ప్రతిపాదన చేయడంతో పాటు అనువైన ప్రభుత్వం కూడా గుర్తించింది. ప్రతిపాదిత స్థలం 20 ఎకరాలు కేటాయించక పోవడం ఏమిటని జిఓ 571 ప్రకారం ఈ భూమినైన ఇచ్చే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని చెబుతున్నారని చల్గల్ లో మరో పది ఎకరాలు ఇవ్వొచ్చు కదా అని అడవులు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కాద అని తాటిపల్లి గుట్టల్లోని వేలాది చెట్లు నరికేసి గుట్టను ధ్వంసం చేయడం ఏమిటని ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కేటాయించిన 200 కోట్ల నుండి 10 కోట్లు వెచ్చించి పర్యావరణాన్ని కాపాడేందుకు భూమి కొనుగోలు చేయండని సూచించారు. 100 కోట్లు వెచ్చించిన గుట్టల ఉనికి అందుబాటులోకి రాలేవని పర్యావరణ పరిరక్షణ కలెక్టర్ బాధ్యత అని అటువంటి కలెక్టర్ గుట్టలు ధ్వంసం చేసి స్కూల్ నిర్మాణం చేపట్టవచ్చని కలెక్టర్ ప్రతిపాదించారా చెప్పాలని నిలదీశారు. ఉద్యమ సమయంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని విద్య వైద్య సాగు నీరు విద్యుత్ అభివృద్ధి ఏవిధముగా చేయాలనీ ఆలోచించారు. ఆ దిశగా ప్రతి జిల్లా కేంద్రానికి ఒక వైద్య కళాశాలతోపాటు అన్ని నియోజవర్గ కేంద్రాల్లో గురుకుల పాఠశాలలు సాగు నీటి కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. కేసీఆర్ మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కడితే రేవంత్ రెడ్డి కనీసం మరమ్మతులు చేపట్టలేకపోతున్నారని ఆవేదన చెందారు. ఎల్ నినో ప్రభావం నుండి బయటపడే అవకాశం ఉందని కన్నెపల్లి వద్ద కాపర్ డ్యాం నిర్మించి నీటిని ఎత్తిపోయండని ఆరు నెలల పాటు నీరు వృధాగా వదిలి పెట్టారని ఇకనైనా నీటిని సద్వినియోగం చేసి రాష్ట్రానీ కరువు కోరల నుండి రక్షించాలని సూచించారు. తాత్కాలిక మరమ్మతులతో కేవలం 100 కోట్లతో నీటిని వినియోగించుకునేందుకు అవకాశం ఉండగా సాగు చేయవద్దు అంటే ఒక్క రైతే కాదు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతారని తెలిపారు. ఫీజు రీయింబర్స్ నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు చదువుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్ ఉన్న ప్రాంతాల్లోనే ఐదెకరాలు సేకరించి భవనాలు నిర్మించాలని ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల బిల్లులు చెల్లించాలని గాంధీనగర్ లో స్కూల్ జగిత్యాల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి ఎమ్మెల్యేకు పవర్ ఆఫ్ అటార్నీ రాసిచ్చారు..కదా అని అభివృద్ధి చేయండని జీవన్ రెడ్డి చురకలు అంటించారు. ఈ కార్యక్రమంలో అయిల్నేని వెంకటేశ్వర రావు ఆనంద్ రావు ఆవారీ శివకేసరి బాబు దేవేందర్ నాయక్ కోరుకంటి రాము శీలం ప్రవీణ్ కుమార్ అయిల్నేని ఆనంద్ రావు కల్లెపల్లి దుర్గయ్య జున్ను రాజేందర్ పొట్టవత్తిని సతీష్ పల్లె రవి బాలె రవి ధర రమేష్ బాబు చందా రాధా కిషన్ నక్క జీవన్ శీలం సురేందర్ గాజుల శ్రీనివాస్ గుండ మధు గాలిపెల్లి అభి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కోజాగిరి పౌర్ణమి శోభ

-మహారాష్ట్రలోని వేద పాఠశాల ఆచార్యులు,విద్యార్థులచే పూజలు

ముధోల్:26అక్టోబర్(తెలంగాణ పత్రిక)

కోజాగిరి పౌర్ణమి వేడుకలు మండల కేంద్రమైన ముధోల్ లో భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ పశుపతినాథ్ శివాలయం, మహాలక్ష్మి మందిరాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకాలు, యాగాలు, హారతులతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శనివారం, ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పంచసూక్త పవమాన అభిషేకం, పవమాన విష్ణు యాగం నిర్వహించారు. సోమవారం కోజాగిరి పౌర్ణమి సందర్భంగా శ్రీ పశుపతినాథ్ శివాలయంలో లఘు రుద్రాభిషేకం, మహాలక్ష్మి



మందిరంలో శ్రీసూక్త అభిషేకం, హారతి నిర్వహించారు. పూజా కార్యక్రమాలతో పాటు హరికథ నిర్వహించి అనంతరం భక్తులకు మహాప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురుపాద పూజ ప్రాముఖ్యతను వివరించారు. గురువుల ఆశీస్సులు పొందుతూ, వారు బోధించిన మార్గంలో నడవడం ద్వారా ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో వేదమూర్తి ఉమేష్ మహారాజ్ (టాక్లికర్), అవధూత్ మహారాజ్, రాజభావు శాస్త్రి, వసంత్ రావు దేశ్పాండే, నర్సింగ్ రావు దేశ్పాండే, ప్రకాష్ శాస్త్రి, ప్రణీత్ శాస్త్రి, మదుకర్ కొండ్పాక్ పాల్గొన్నారు. మహారాష్ట్రలోని పూర్ణ సమీపంలోని వేద పాఠశాల, గురుకులానికి చెందిన ఆచార్యులు, విద్యార్థులు హాజరయ్యారు..బీసీ సంఘం అధ్యక్షుడు వరగంటి విట్టల్, కోశాధికారి జిందంవార్ వెంకటేష్, ఉపాధ్యక్షుడు పల్లె నాగేష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోతన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదమూర్తులు, మహారాజ్లను శాలువాలతో సన్మానించి వారి ఆశీర్వాదాలు పొందారు. కోజాగిరి పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు, యాగాల్లో భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. దీంతో పట్టణంలోని ఆలయాల్లో భక్తిమయ వాతావరణం నెలకొంది.

భూముల రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి:

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం బాసర మండలంలోని మధాపూర్ గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత అధికారుల నుంచి గ్రామంలో చేపట్టిన రీసర్వే గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బంది తప్పనిసరి క్షేత్రస్థాయి సర్వే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు. సర్వే నిర్వహణకు సంబంధించిన రైతులకు సమాచారం ముందుగానే అందించాలన్నారు. సంబంధిత కమతాల రైతులంతా సర్వే సమయంలో అందుబాటులో ఉండేలా చూడాలని వివరించారు. సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. ఈ పరిశీలనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపిడివో దేవేందర్ రెడ్డి, రెవెన్యూ, సర్వే అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకుడు పవన్ వాల్మీకి

కల్వకుర్తి అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక



హైదరాబాద్ రవీంద్ర భారతి లోని నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పవన్ వాల్మీకి పాల్గొని ఆది కవి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.

ఇందిరమ్మ ఇళ్లపై ఆరోపణలు అవాస్తవం.. కార్యదర్శికి గ్రామ ప్రముఖుల మద్దతు

వేలేరు , అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):




హనుమకొండ జిల్లా వేలేరు మండలం గుండ్లసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం రూ.50 వేలు అడుగుతున్నారన్న ఆరోపణలను గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి ఖండించారు. మొదటి విడతలో 15 ఇళ్లు మంజూరయ్యాయని, రెండో విడత కోసం ఇందిరమ్మ కమిటీ ద్వారా 18 మంది పేర్లను ఉన్నతాధికారులకు పంపించామని తెలిపారు. ఇళ్ల మంజూరు ఉన్నతాధికారుల పరిశీలన, ఆమోదం మేరకే జరుగుతుందని స్పష్టం చేశారు.కార్యదర్శికి మద్దతుగా మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి, వాసుదేవరెడ్డి, కేశిరెడ్డి, సమ్మిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు మాట్లాడుతూ సత్యనారాయణ రెడ్డి ప్రజలకు సహకరిస్తూ నిజాయితీగా విధులు నిర్వహిస్తున్నారని, గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.

పంటల వైవిధ్యీకరణ , రాయితీపై శనగ విత్తనాల పంపిణీ

-కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజు అధ్వర్యంలో...

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 26.



కోటగిరి మండల కేంద్రంలోని చావిడి ప్రాంగణంలో మంగళ వారం నాడు నిర్వహించనున్న ఎల్నినో ప్రభావంపై అవగాహన, పంటల వైవిధ్యీకరణ సమావేశానికి సమావేశము నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాబోయే యాసంగి సీజన్లో ఎల్నినో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడి పరిస్థితులు, వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ఆరు తడి పంటల సాగు ప్రాముఖ్యత, పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు పెట్టుబడి నష్టాలను నివారించుకునే అంశాలపై అవగాహన కల్పించను న్నారు. ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని, తక్కువ నీటి అవసర మయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించే లక్ష్యంతో రైతుల కు రాయితీపై శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలి కూడా నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతిని ధులు గ్రామ ప్రజలు రైతులు హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి రాజు కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

శంషాబాద్ లో బిజెపి నిరసన కార్యక్రమం.

-మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా ఖర్గే దిష్టిబొమ్మ దహనం
-ప్రధాని మోదీ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం:
-రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో నిరసన..
-కార్యక్రమంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలకు నిరసనగా రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాపయ్య గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, వై. శ్రీధర్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని, ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని పదేపదే అవమానకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బీజేపీ నాయకులు విమర్శించారు. రాజకీయాల్లో విమర్శలకు హద్దులు ఉండాలని, వ్యక్తిగత దూషణలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ నాయకులు వెంకటేశ్ గుప్తా,వంశీకృష్ణ, విఠల నరసింహ,మోహన్ సింగ్, మోటే శ్రీను, నరసింహ యాదవ్, శ్రీనివాస్ చారి,హరీష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్, నరసింహ,నవీన్‌తో పాటు పలువురు జిల్లా,రాష్ట్ర నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట ఆలయ భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

-ఆలయానికి వచ్చే భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత..
-సీసీ కెమెరాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి -- జిల్లా ఎస్పీ



తెలంగాణ పత్రిక అక్టోబర్ 26

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ భద్రతపై ఆలయ ఈఓ, ఎస్పీఎఫ్ అధికారులతో కలిసి ఈఓ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తుల భద్రత, నేరాల నివారణ, భద్రతా ఏర్పాట్ల పటిష్టతపై అధికారులకు పలు సూచనలు చేశారు.
అనంతరం ఎస్పీ యాదగిరిగుట్టలోని కల్యాణకట్ట, పుష్కరిణి (గుండం) ప్రాంతాలను సందర్శించి అక్కడి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, అన్ని కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కీలకమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, నిరంతర నిఘా, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పర్యవేక్షణ, భద్రతా తనిఖీలను మరింత పటిష్టం చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, ఎస్పీఎఫ్, ఆలయ అధికారుల మధ్య సమన్వయంతో పనిచేయాలని, నేరాల నివారణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ ఈఓ భవానీ శంకర్, యాదాద్రి డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, ఎస్పీఎఫ్ ఆర్ఐ శేషగిరి రావు, సీఐ శంకర్, ఆర్ఐ శ్రీనివాస్, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తంగళ్ళపల్లి ఫ్రెండ్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

తెలంగాణ పత్రిక సిరిసిల్ల

అధ్యక్షులుగా ఎడమల శ్రీధర్ రెడ్డి ఎన్నిక
నూతన కార్యవర్గానికి ధ్రువీకరణ పత్రాల అందజేత
తంగళ్ళపల్లి: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి ఫ్రెండ్స్ క్లబ్ కార్యవర్గ సభ్యుల ఎన్నికలు ఈరోజు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని, ఎన్నికైన సభ్యులకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎడమల శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అంకారపు బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా లింగాల భూపతి, కోశాధికారిగా గొల్లపల్లి మల్లేశం గౌడ్, సహాయ కార్యదర్శిగా మచ్చ శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎర్ర శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల అధికారులుగా మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, చిట్యాల రత్నాకర్, తిరుణాహరి జీవన్ మూర్తి వ్యవహరించారు. ఎన్నికల ప్రక్రియ అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీరాజ్యం, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, రిటైర్డ్ రెవెన్యూ అదనపు కార్యదర్శి తుమ్మ రామస్వామి, బస్సు వేణు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎడుమల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన గౌరవ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు సభ్యుల సహకారంతో అదే విధంగా కార్యవర్గ సభ్యుల సహకారంతో క్లబ్బును మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు, ఈ సందర్భంగా క్లబ్బు గౌరవ సభ్యుడు కీర్తిశేషులు అంకారపు పెంటయ్య గారికి గౌరవ సభ్యులు ఘన నివాళులు అర్పించారు రెండు నిమిషాలు మౌనం పాటించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. స్నేహం, సేవ, ఐక్యత అనే లక్ష్యాలతో ఫ్రెండ్స్ క్లబ్ తంగళ్ళపల్లిని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం సమష్టిగా పనిచేయనుంది.



ఉద్యమకారుల అరెస్టులతో అవమానించడం తగదు

-ప్రభుత్వానికి సహకరిస్తున్న వారిని అదుపులోకి తీసుకోవడంపై నేతల ఆగ్రహం
-ఉద్యమకారుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి వంగూరి గంగిరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ముందస్తు అరెస్టుల పేరుతో అదుపులోకి తీసుకోవడం సరికాదని తెలంగాణ ఉద్యమ నేత, సామాజికవేత్త, కవి, రచయిత వంగూరి గంగిరెడ్డి అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు ప్రక్రియలో ప్రభుత్వానికి సహకరిస్తున్న సమయంలో పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు. సోమవారం షాద్‌నగర్ పోలీసులు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ పి. వెంకట్రాంరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కేపీ, ఉద్యమ నేత పినపాక ప్రభాకర్‌రావులను ముందస్తు అరెస్టుల పేరుతో అదుపులోకి తీసుకోవడంపై గంగిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉద్యమకారులు ఎలాంటి కార్యక్రమానికి పిలుపునిచ్చారో తెలుసుకోకుండా అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు.

గుర్తింపు ప్రక్రియకు సహకరిస్తున్నాం

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేలా గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తూ శాంతియుతంగా పోరాటం చేస్తున్నామని వెంకట్రాంరెడ్డి, పినపాక ప్రభాకర్‌రావు, సీనియర్ జర్నలిస్ట్ కేపీ తెలిపారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని, గుర్తింపు ప్రక్రియకు సంబంధించి తమ సూచనలు, సలహాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యమకారుల సమస్యలపై ఆచార్య కోదండరాం నేతృత్వంలో, కాంగ్రెస్ నేత కేశవరావు ఆధ్వర్యంలో చేపట్టిన ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసిందని వారు గుర్తుచేశారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం అవసరమైన మార్గదర్శకాల రూపకల్పనలో తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు.

పోలీసుల వైఖరిలో మార్పు రావాలి

ఎవరో ఇచ్చిన పిలుపుతో సంబంధం లేని ఉద్యమకారులను అరెస్టుల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం తగదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు అన్ని వర్గాలతో కలిసి పోరాడిన ఉద్యమకారుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, పోలీసులకు ఉందన్నారు.
ఉద్యమకారుల పట్ల సంయమనంతో వ్యవహరించాలని, వారి సమస్యలను అర్థం చేసుకొని చర్చల ద్వారా పరిష్కరించాలని వారు కోరారు. ముందస్తు అరెస్టులకు దారితీసిన పరిస్థితులపై

కామారెడ్డి జిల్లాలో నవంబర్ 4న జిల్లా స్థాయి యువజనోత్సవం

-యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలి
కామారెడ్డి ,అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ అనుమతితో, తెలంగాణ రాష్ట్ర యువజన సేవల శాఖ మార్గదర్శకాల ప్రకారం 2026 నవంబర్ 4వ తేదీన కళా భారతి ఆడిటోరియం, కామారెడ్డి లో జిల్లా స్థాయి యువజనోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శ్రీ రంగ వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. 30వ జాతీయ యువజనోత్సవం--2027లో పాల్గొనేందుకు ప్రతిభావంతులైన యువతను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యువతలో సృజనాత్మకత, కళాత్మక ప్రతిభ, నాయకత్వ లక్షణాలు , సామాజిక బాధ్యతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. నిర్వహించనున్న పోటీలు జిల్లా స్థాయి యువజనోత్సవంలో క్రింది ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. జానపద నృత్యం భారతీయ సంప్రదాయ జానపద నృత్య ప్రదర్శన. ఒక్కో బృందంలో సహాయక కళాకారులతో కలిపి గరిష్ఠంగా 10 మంది పాల్గొనవచ్చు. ప్రదర్శన సమయం 5--8 నిమిషాలు. జానపద గానం ప్రాంతీయ భాషల్లో భారతీయ జానపద గీతాల ప్రదర్శన. ఒక్కో బృందంలో గరిష్ఠంగా 10 మంది పాల్గొనవచ్చు. ప్రదర్శన సమయం 5--8 నిమిషాలు. సినీ పాటలు, మెడ్లీ పాటలకు అనుమతి లేదు. చిత్రలేఖనం "నషా ముక్త యువ" (వ్యసన రహిత యువత) లేదా "యువత ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం" అనే అంశాలపై చిత్రలేఖనం. ఏ3 పరిమాణం కాగితంపై చిత్రాన్ని రూపొందించాలి. గరిష్ఠ సమయం 90 నిమిషాలు. కవితా రచన హిందీ, ఇంగ్లీష్ ప్రాంతీయ భాషలో స్వీయ రచనతో కవితా రచన. గరిష్ఠ సమయం 90 నిమిషాలు. నుక్కడ్ నాటకం వ్యసన విముక్తి, ప్రభుత్వ పథకాలు, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక , యువజన సంబంధిత అంశాలపై నాటక ప్రదర్శన. ఒక్కో బృందంలో గరిష్ఠంగా 10 మంది పాల్గొనవచ్చు. పోటీల్లో పాల్గొనేవారి ప్రతిభను సంబంధిత అంశాలకు నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం న్యాయనిర్ణేతలు మూల్యాంకనం చేసి విజేతలను ఎంపిక చేస్తారు.

అర్హతలు నిబంధనలు

పోటీల్లో పాల్గొనే యువత వయస్సు 15 నుంచి 29 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రతి పాల్గొనేవారు నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఒక పోటీలో మాత్రమే పాల్గొనాలి. పాల్గొనేవారు సంబంధిత శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి.

రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక

జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన విజేతలు 2026 డిసెంబర్ మొదటి వారంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యువజనోత్సవంలో పాల్గొనే అవకాశం పొందుతారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన యువత 2027 జనవరి 10 నుంచి 12వ తేదీ వరకు న్యూఢిల్లీలో నిర్వహించనున్న 30వ జాతీయ యువజనోత్సవంలో పాల్గొనే అవకాశం ఉంటుంది.

విద్యాసంస్థలు, యువజన సంఘాలకు విజ్ఞప్తి

కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, యువజన సంఘాలు మరియు సాంస్కృతిక సంస్థలు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన ప్రతిభావంతులైన యువతను పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శ్రీ రంగ వెంకటేశ్వర్ గౌడ్ కోరారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని విజ్ఞప్తి చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

ఆదివాసీల ఆశజ్యోతి కొమరం భీమ్ కు ఘన నివాళులు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 26

సోమవారం లక్ష్మీదేవి పల్లి మండలం కేంద్రం కొమరం భీమ్ సర్కిల్ (ఇల్లందు క్రాస్)నందు ఉన్న కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆదివాసి నాయకులు అనంతరం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు మాట్లాడుతూ కొమరం భీమ్ నిజాం సర్కార్ పై జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో ఆదివాసులకు భూమిపై అడవిపై నీటిపై హక్కు ఉందని నిజాం సర్కార్ పై వీరోచిత పోరాటం చేసి సాధించిన వీరుడు ఆదివాసి ముద్దుబిడ్డ గోశీడు బెబ్బిలి కొమరం భీమ్ 86వ వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు ఘన నివాళులు అర్పించడం జరిగినదని అడవి పై హక్కుల కోసం ఆదివాసీలకు అన్ని హక్కులు అందాలని పోరాటం చేసాడని ఆనాడు కొమరం భీమ్ పోరాట ఫలితమే నేడు ఆదివాసి తరాలకు అందుతుందని ఫలాలు అన్నారు ఈ సందర్భంగా భీమ్ త్యాగాలను కొణియడారు అంతటి గొప్ప పోరాట నాయకుడి కి నేడు తెలంగాణ రాష్ట్రంలో కొమరం భీమ్ జయంతిని, వర్ధంతి అధికారికంగా



ప్రభుత్వం నిర్వహించకపోవడం ఆదివాసులను పిస్మరించడమే అని, నిజాం సర్కారుపై తిరుగుబావుటను ఎగురావేసిన ప్రాణత్యాగం చేసిన గుర్తింపు లేకుండా పోయిందని అది కేవలం ఆదివాసీ నాయకుడనే కారణంతో మాత్రమే ఇలా చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం జయంతికి, వర్ధంతికి జిల్లా స్థాయిలో నిధులు మంజూరు చేయకపోవడం చాలా దారుణమని ఆదివాసీలను వారి పోరాటాలను అణగదొక్కాలని చూస్తున్నారని అన్నారు. నేటికీ ఆదివాసీలు తమ హక్కుల కోసం చట్టాల కోసం ఉద్యోగాల కోసం పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారని అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ వాటిని అమలు చేసే ప్రయత్నం చేయటం లేదని ఆదివాసీల మనుగడ కోసం అభ్యున్నత కోసం సంస్కృతి సంప్రదాయాల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయవలసిన అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు చేయకుండా వారికి అందాల్సిన విధంగా అందకుండా చేస్తున్నాయని ఈ సందర్భంగా అన్నారు.కొమరం బీమ్ కు గుర్తింపు ఇచ్చి రాష్ట్ర వ్యాప్తనంగా జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాయం లక్ష్మీనర్సు (తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి)బట్టు కనకరాజు (సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి) వర్సా నరసింహారావు (తుడుం దెబ్బలక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు) తాటి పుల్లయ్య (జిల్లా నాయకులు,)గుమ్మడిశెట్టి (తుడుందెబ్బ సీనియర్ నాయకులు)గొప్ప రమేష్, పడిగా రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం



పాపన్నపేట, అక్టోబర్ 26:(తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన అల్పాహార పథకం కార్యక్రమాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం ప్రతి ఒక్కరు పాఠశాలలో తినాలని ,ఆకలితో ఉండవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, పాఠశాల చైర్మన్ భవాని, ప్రధానో పాధ్యాయులు మహేశ్వర్,మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ ,మాజీ ఉప సర్పంచ్ ఖలీమ్ , ముశెట్టి కిష్టయ్య , శివయ్య ,నంగమేశ్వర్, శ్రీనివాస్ ,చోటు , రమేష్ ,ఉదయ్ , ప్రవీణ్ గౌడ్ , భూమయ్య ,పాలు ,వినీష్ గౌడ్ హరీష్ ,శ్రీశైలం ,రాజు ,ఆంజనేయులు పాల్గొన్నారు.

బాసర ఐఐఐటిలో నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు

-రెండు, మూడు రోజుల్లో విద్యార్థులకు భౌతిక తరగతులు ప్రారంభిస్తాం:జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

బాసర ఐఐఐటి (ఆర్జియుకేటీ)లో విద్యార్థులకు నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బాసర ఐఐఐటి ను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఐఐఐటి లో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కలిపి పదివేల మంది వరకు ఉంటారని, వారికి తాగునీరు, రోజువారి అవసరాల నిమిత్తం ప్రతి రోజూ దాదాపు15 లక్షల లీటర్ల వరకు నీరు కావాలని అన్నారు. గోదావరి నది వద్ద ప్రత్యేకంగా ఐఐఐటి కోసం 60 హెచ్ పి సామర్థ్యం గల మూడు మోటార్లు అందుబాటులో ఉండగా, వాటిలో ప్రస్తుతం ఒకటి పూర్తిస్థాయిలో పని చేయగా, రెండు పనిచేయడం లేదని అన్నారు. ఈ విషయం తమ దృష్టికి రాగానే రెండు మోటార్ల మరమ్మత్తుల కొరకు 8 లక్షల రూపాయలను కేటాయించినట్లు వివరించారు. ఇప్పటికే సంబంధిత సాంకేతిక నిపుణుల బృందం ఇంటెక్ వెల్ ను సందర్శించిందని తెలిపారు. పది రోజుల్లోనే రెండు మోటార్లను బాగు చేసి నీటి సరఫరాకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఒక మోటారు దాదాపు రోజుకు 25 లక్షల లీటర్లను సరఫరా చేయగలదని వివరించారు. ఈ నీరు ఐఐఐటి రోజువారీ అవసరాలకు సరిపోతుందని చెప్పారు. పెరుగుతున్న నీటి అవసరాలు, భవిష్యత్తును దృష్టిలో



ఉంచుకొని మరొక నూతన మోటార్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఐఐఐటి అవసరాలకు ఇంకనూ నీరు అవసరమైతే రోజుకు 10 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయగలిగే సామర్థ్యం ఉన్న గ్రామపంచాయతీ ఇంటెక్ వెల్ నుంచి 1.3 నుంచి 1.5 ఎంఎల్ డి నీటిని అందిస్తామని అన్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. ఐఐఐటి ప్రాంగణంలో 29 ఎకరాల విస్తీర్ణంలో నీటి నిల్వ కుంట అందుబాటులో ఉందని, దాని ద్వారా కూడా ఐఐఐటి అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం ఆ కుంటను శుభ్రం చేసి మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం నీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు లేవని, విద్యార్థులకు రెండు, మూడు రోజుల్లోనే భౌతిక తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంటనే భౌతిక తరగతులు ప్రారంభించేలా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు రోజువారి నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని



వివరించారు. నీరు తగినంత లభ్యంగా ఉందని, నీటి సరఫరా లోనే కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.అంతకుముందు గోదావరి నది వద్ద గల ఐఐఐటికి నీటిని సరఫరా చేసే ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. నీటి సరఫరాకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు మోటార్లకు అవసరమైన పరికరాలను తెప్పించి, వీలైనంత త్వరగా మరమ్మతులను పూర్తిచేయాలని అన్నారు.

ఆ తర్వాత ఐఐఐటి ప్రాంగణంలోని నీటి కుంటను, పంపు హౌస్ ను పరిశీలించారు.

ఈ కార్యక్రమాల్లో ఖైసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, గ్రిడ్ డిఈఈ, ఈఈ లు రాజేశ్వర్ రావు రాఘవేంద్ర రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపిడివో దేవేందర్ రెడ్డి, ఐఐఐటి డీన్ లు మహేష్, విఠల్, విద్యార్థి సంక్షేమ అధికారి నాగరాజు, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేసిన

--మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట: తెలంగాణ పత్రిక అక్టోబర్ 26

నియోజకవర్గంలో గుడిసెలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు అందిస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రాదే శ్యాం ఫంక్షన్ హాల్ లో రెండవ విడత మంజూరైన గుడిసెలు ఉన్న లబ్ధిదారులకు ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హాయంలో పేదవారికి ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. పేదవారి సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మెదక్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే రూ. 5 లక్షలతో ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్.హలవత్ మోహన్ నాయక్, సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, మరియు కొరివిపల్లి సర్పంచ్ పుల్లారావు ఖాజాపూర్ సర్పంచ్ మన్నే బాలస్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజిరెడ్డి సర్పంచుల జిల్లా ఫోరం అధ్యక్షుడుఆవుల గోపాల్ రెడ్డి, యాదవరావు. వడ్ల శ్రీనివాస్.తిగుళ్ల భిక్షపతి .ప్రభాకర్, రాజశేఖర్ రెడ్డి. తోపాటు ఆయా గ్రామాల సర్పంచ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శం, స్ఫూర్తిదాయకం

-ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

పాలకుర్తి అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక):

వాల్మీకి మహర్షి జీవితం, ఆయన రచించిన రామాయణం మానవాళికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వాల్మీకి మహర్షి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి ఆదికవిగా ప్రసిద్ధి చెందారని, ఆయన రచించిన రామాయణం మానవ జీవితానికి మార్గదర్శకమని వెల్లడించారు.అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, ఆర్టీఏ సభ్యులు చిలువేరు అభి గౌడ్, జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహారావు, వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు కెంగర్ల మల్లేష్, కార్యదర్శి వెంకటేష్, సంఘం సభ్యులు, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జయ మల్లేశం, టికేవిఎన్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్, ఇతర కుల సంఘ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐడీఓసీ సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీ హిల్స్ నియోజకవర్గం, రహమత్ నగర్ డివిజన్ లో అక్రమ బోర్లపై రెవెన్యూ అధికారుల కొరడా

హైదరాబాదు (జూబ్లీ హిల్స్ తెలంగాణ పత్రిక):



భూగర్భజల వనరుల అధికారుల ఆదేశాలతో అక్రమంగా వేసిన బోర్లపై ఖైరతాబాద్ రెవెన్యూ అధికారులు కొరడా ఝళిపించారు. గతంలో అక్రమ బోర్ల ఏర్పాటు, అక్రమ నీటి దందా పై స్థానిక పత్రికలో వరుస కథనాలు వెలువడడంతో స్పందించి గ్రౌండ్ వాటర్ అధికారుల ఆదేశాలతో ఖైరతాబాద్ మండల రెవెన్యూ అధికారులు అనుమతి లేకుండా వెలసిన బోర్లను సీజ్ చేసి, నోటీసులు జారీ చేశారు. ఖైరతాబాద్ మండల తహసీల్దార్ అనుమతి లేకుండా బోర్లు ఏర్పాటుచేసి, యథేచ్ఛగా నీటి వ్యాపారం కొనసాగిస్తుండడంతో అధికారుల ఆదేశాలతో గతంలో నోటీసులు జారీ చేశామన్నారు. అయినా ఇప్పటి వరకు నోటీసులకు స్పందన లేదన్నారు. గ్రౌండ్ వాటర్ అధికారుల ఆదేశాలతో బౌరంపేట లో బోర్లను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

-బొంరాస్ పేట్ బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 26) తెలంగాణ పత్రిక:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని బొంరాస్‌పేట్ మండలంలో బీజేపీ నాయకులు సోమవారం ప్రారంభించారు. మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో గ్రాడ్యుయేట్ డిగ్రీ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు బీజేపీ మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియపై నాయకులు చర్చించారు. అనంతరం మండల పరిధిలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు నాయకులకు బాధ్యతలను అప్పగించారు. గ్రామాల



వారీగా ఓటర్లను గుర్తించడం, అర్హులైన గ్రాడ్యుయేట్లతో ఓటరు నమోదును చేయించడం, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై నాయకులు దృష్టి సారించాలని నిర్ణయించారు. పార్టీ నాయకులు తమకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వహించాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగురావు, మండల అధ్యక్షుడు ఉప్పరి జగదీశ్వర్ సాగర్, మాజీ మండల అధ్యక్షుడు సీహెచ్ నరసింహులు, ఎమ్మెల్సీ మండల ఇన్‌చార్జీలు ముకుందం యాదవ్, రాజు నాయక్, ఉప్పు జగదీశ్వర్, ఏ. శ్రీనివాస్, అంజయ్య, నారాయణ గౌడ్, రాజారాం రెడ్డి, రఘు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు సమష్టిగా పనిచేయాలని నాయకులు నిర్ణయించారు.

కోమటిపల్లిలో డబుల్ రోడ్డు నిర్మాణానికి సహకరించాలి

-40 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణ పనులు

-గ్రామస్తులకు కాంగ్రెస్ నాయకుడు మశిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి

మంగపేట, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):



ములుగు జిల్లా మంగపేట మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనులు సజావుగా పూర్తయ్యేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మశిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. కోమటిపల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా 20 అడుగుల చొప్పున మొత్తం 40 అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా గ్రామ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు తోడ్పాటును అందించాలని మశిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.

ప్రధాన సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు

-గ్రామ సేవ కమిటీ ఆధ్వర్యంలో




గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రజావాణిలో గ్రామ సేవా కమిటీ తరపున రెండు ప్రధాన అంశాల పై వినతి పత్రం అందించారు మొదటి అంశంగా గాంధీ చౌక్ వద్ద గల వాటర్ ట్యాంక్ లో 4 నెలలుగా వాగులో మోటారు చెడిపోయి నీరు ఇవ్వడం లేదని ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులకు ఎన్నోసార్లు సమస్య కోసం అడిగినప్పటికీ ఎలాంటి స్పందన లేనందున నేడు ప్రజావాణిలో ఫిర్యాదు చేయవలసి వచ్చిందని తక్షణమే వాగులో గల మోటారు దానిని సరి చేయాలని కోరుతూ రెండు అంశంగా గంభీరావుపేట లింగన్నపేట వాగులో నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద తాత్కాలిక మట్టి రోడ్డు పనులు ముమ్మరం చేసి వెంటనే ప్రజల సౌకర్యార్థం బస్సులను పున ప్రారంభించే దిశగా పనులు త్వరగా పూర్తిచేయాలని గ్రామ సేవా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో రాగిశెట్టి నారాయణ జెల్ల బుదయ్య తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

నాగ్సన్‌పల్లిలో అక్రమ ఇసుక నిల్వలు సీజ్

-తహసిల్దార్ సతీష్ కుమార్



పాపన్నపేట,అక్టోబర్26: (తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామంలో మూడు చోట్ల అక్రమంగా నిల్వ చేసిన 19 ట్రాక్టరల ఇసుకను సోమవారం నాడు సీజ్ చేసినట్లు పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని, అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన ఇసుకను గుర్తించినట్లు వెల్లడించారు. సదరు ఇసుక నిల్వలపై విచారణ నిర్వహించగా, ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను నిల్వ చేసినట్లు గుర్తించడంతో, మండల గిర్దావర్ శరత్, నాగ్సాన్‌పల్లి గ్రామ ఇూా భూమయ్య ఆధ్వర్యంలో అక్రమంగా దాచిన ఇసుక కుప్పలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా మంజీరా నది నుంచి ఇసుకను తరలిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

అక్టోబర్ 26 భువనగిరి:

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో మండలోని లబ్ధిదారులకు సోమవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. అర్హులైన 38మంది లబ్ధిదారులకు మున్సిపల్ కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి, జూలూరు పిఎసిఎస్ చైర్మన్లు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవ రెడ్డి,సర్పంచులు,సీనియర్ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి..

-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎన్నికల అధికారి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 26



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల జాబితాను 01.11.2026 అర్హత తేదీగా నిర్ణయించి నూతనంగా రూపొందిస్తున్న నేపథ్యంలో, జిల్లాలోని అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ కోరారు. ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి, జన్కో సంస్థలతో పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రత్యేకంగా లెటర్ వ్రాసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 01.11.2023 నాటికి కనీసం మూడు సంవత్సరాల ముందే గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పూర్తి చేసిన వారు పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు. అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా 06.11.2026 (శుక్రవారం) లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో https://ceotelangana.nic.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవారు ఫారం-18తో పాటు డిగ్రీ సర్టిఫికెట్ స్వీయ ధ్రువీకరణ ప్రతిని, గెజిటెడ్ అధికారి ధ్రువీకరణతో సంబంధిత సహాయ ఓటరు నమోదు అధికారి లేదా నియమిత అధికారులకు సమర్పించా లని తెలిపారు. జిల్లాలోని సింగరేణి, జెన్కో సంస్థలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యుల్లో అర్హులైన పట్టభద్రులను కూడా ఓటర్లుగా నమోదు చేయిం చాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియ లో పట్టభద్రులు భాగస్వాములు కావడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల జాబితా ముసాయిదా, తదుపరి ప్రక్రియ అనంతరం తుది ఓటర్ల జాబితాను 30.12.2026న ప్రచురించనున్నట్లు తెలిపారు. నిర్దిష్ట గడువులోగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు దరఖాస్తు చేసుకుని ఓటరు జాబితాలో తమ పేరు నమోదు అయ్యేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

- పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో సామాజిక బాధ్యత చాటుకున్న మీడియా ప్రతినిధులు

- రక్తదానం చేసిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్యతో పాటు జర్నలిస్టులు

తెలంగాణ పత్రిక,సూర్యాపేట, అక్టోబర్ 26



రక్తదానం.ప్రాణదానంతో సమానం ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే సంకల్పంతో జర్నలిస్టులు రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య రక్తదానం చేశారు. ఆయనతో పాటు జర్నలిస్టులు సందీప్, అనిల్, శ్రీనివాస్ తదితరులు శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తం అవసరమైన వారికి సకాలంలో అందితే ప్రాణాలను కాపాడవచ్చనే సందేశాన్ని ఈ సందర్భంగా జర్నలిస్టులు చాటిచెప్పారు. వార్తల సేకరణతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, అవసరమైన సందర్భాల్లో సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలనే స్ఫూర్తిని తమ చర్య ద్వారా చాటారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని తమ వంతు సహకారం అందించారు.

ఆదివాసీల ఆశజ్యోతి కొమరం భీమ్ కు ఘన నివాళులు

తెలంగాణ పత్రిక, అక్టోబర్ 26:



సోమవారం లక్ష్మీదేవి పల్లి మండలం కేంద్రం కొమరం భీమ్ సర్కిల్ (ఇల్లందు క్రాస్)నందు ఉన్న కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆదివాసి నాయకులు అనంతరం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు మాట్లాడుతూ కొమరం భీమ్ నిజాం సర్కార్ పై జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో ఆదివాసులకు భూమిపై అడవిపై నీటిపై హక్కు ఉందని నిజాం సర్కార్ పై వీరోచిత పోరాటం చేసి సాధించిన వీరుడు ఆదివాసి ముద్దుబిడ్డ గోశేడు బెబ్బిలి కొమరం భీమ్ 86వ వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు ఘన నివాళులు అర్పించడం జరిగినదని అడవి పై హక్కుల కోసం ఆదివాసీలకు అన్ని హక్కులు అందాలని పోరాటం చేసాడని ఆనాడు కొమరం భీమ్ పోరాట ఫలితమే నేడు ఆదివాసి తరాలకు అందుతుందని ఫలాలు అన్నారు ఈ సందర్భంగా భీమ్ త్యాగాలను కొణియడారు అంతటి గొప్ప పోరాట నాయకుడి కి నేడు తెలంగాణ రాష్ట్రంలో కొమరం భీమ్ జయంతిని, వర్ధంతి అధికారికంగా ప్రభుత్వం నిర్వహించకపో వడం ఆదివాసులను పిస్మరించడమే అని, నిజాం సర్కారుపై తిరుగుబావుటను ఎగురావేసిన ప్రాణత్యాగం చేసిన గుర్తింపు లేకుండా పోయిందని అది కేవలం ఆదివాసీ నాయకుడనే కారణంతో మాత్రమే ఇలా చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం జయంతికి, వర్ధంతికి జిల్లా స్థాయిలో నిధులు మంజూరు చేయకపోవడం చాలా దారుణమని ఆదివాసీలను వారి పోరాటాలను అణగదొక్కాలని చూస్తున్నారని అన్నారు. నేటికీ ఆదివాసీలు తమ హక్కుల కోసం చట్టాల కోసం ఉద్యోగాల కోసం పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నారని అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ వాటిని అమలు చేసే ప్రయత్నం చేయటం లేదని ఆదివాసీల మను గడ కోసం అభ్యున్నత కోసం సంస్కృతి సంప్రదా యాల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయవలసిన అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు చేయకుండా వారికి అందాల్సిన విధంగా అందకుండా చేస్తున్నా యని ఈ సందర్భంగా అన్నారు.కొమరం బీమ్ కు గుర్తింపు ఇచ్చి రాష్ట్ర వ్యాప్తనంగా జయంతి, వర్ధంతు లను అధికారికంగా నిర్వహిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాయం లక్ష్మీనర్సు (తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి)బట్టు కనకరాజు (సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి) వర్సా నరసింహారావు (తుడుం దెబ్బలక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు) తాటి పుల్లయ్య (జిల్లా నాయకులు,) గుమ్మడిశెట్టి (తుడుందెబ్బ సీనియర్ నాయకులు)గొప్ప రమేష్, పడిగా రామారావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో ఘనంగా వాల్మీకి జయంతి

-పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)



జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఒక బోయవాడు గొప్ప కవిగా ఎలా మారాడో వాల్మీకి జీవితమే ఉదాహరణ అని చెప్పారు. ఆయన వల్లనే రామతత్వం అందరికీ బోధపడిందని, ఆయన రచించిన ఏడు కాండాల రామాయణం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఆయన జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, బిసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, డిఈవో భోజన్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎల్డిఎం రామ్ గోపాల్, సహాయ బిసి అభివృద్ధి అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా వాల్మీకి సంఘ ప్రతినిధులు ఆకుల సుదర్శన్, వేల్పుల మల్లేష్, ఎండపల్లి అశోక్, ఆకుల రాజేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యూ పిఎస్ఉ జి ఏ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ డిపార్ట్మెంటల్ పోటీలు ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 26



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా లో డబల్యూపిఎస్ ఉ జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ పిఎస్ఉ జిఏ) ఆధ్వర్యంలో (సోమవారం)న అథ్లెటిక్స్ డెపార్ట్మెంట ల్ పోటీలు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్, కొత్తగూడెం నందు ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డివైపిఎం జి.హరీష్ (హానరరీ సెక్రటరీ), ఎఐటియూ సి వైస్ ప్రెసిడెంట్ కె రాములు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ప్రారంభించినారు. డివైపిఎ ం జి.హరీష్ మాట్లాడుతూ, అథ్లెటిక్స్ గేమ్ ఇది ఒక వ్యక్తిగత గేమ్ అని అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారే విజేతలుగా నిలుస్తారని అన్నారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరి యాకి రీజనల్ లెవెల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పాల్గొన్ని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని క్రీడలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులకు ఈ సందర్భంగా తెలియజేశారు.



యూనియన్ ప్రతినిధులు అథ్లెటిక్స్ లో ఆడుటకు వచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డివైపిఎం జి.హరీష్ తో పాటు ఎఐటియూసి వైస్ ప్రెసిడెంట్ కె రాములు , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సందబోయిన శ్రీనివాస్, జనరల్ కాప్టెన్ రాజ శేఖర్ అథ్లెటిక్స్ లో పాల్గొన్న క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ అధ్వర్యంలో మన ఇంటికి-- మన బాత్‌రూమ్--

-ఎం ఎన్ ఆర్ ఈజీ ఎ పారిశుధ్య అవగాహన కార్యక్రమం

వెంకటాపురం. (నూగురు)అక్టోబర్ 26:తెలంగాణ పత్రిక ::





ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ముకునూరు పాలెం గ్రామంలో మన ఇంటికి – మన బాత్రూం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు ఉపాధి హామీ పథకం టి ఎ సాయిబాబు. ముకునూరు పాలెం స్కూల్ ప్రధానోపాధ్యాయులు. కారం. నాగ రాజు, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కొప్పుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సాయిబాబు మాట్లాడుతూ "ప్రతి ఇంటికి మరుగుదొడ్డి -- ఆరోగ్యకరమైన కుటుంబానికి తొలి అడుగు" మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం ప్రతి కుటుంబ సభ్యుడి బాధ్యత. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా, ప్రతి ఇంటిలో సురక్షితమైన మరుగుదొడ్డిని నిర్మించుకొని, దానిని క్రమం తప్పకుండా ఉపయోగించడం ద్వారా మన గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా మార్చుకోవచ్చు. మరుగు దొడ్డి వినియోగం వల్ల వ్యాధుల వ్యాప్తిని తగ్గించడంతో పాటు, మహిళలు, పిల్లలు మరియు వృద్ధులకు భద్రత, గౌరవం కలుగుతుంది. ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి. మరుగుదొడ్డిని ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలి. బహిరంగ మలవిసర్జనను పూర్తిగా నివారించాలి. మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. ఇంటి చుట్టూ చెత్త, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, మరియు గ్రామస్తులు వెంకటాపురం కోఆర్డినేటర్ జి హనుమంత్ యానిమేటర్స్ నరేష్ ప్రశాంత్ ఇందిరా పద్మ ఉషా పాల్గొన్నారు.

సింగరేణిలో 'విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు-2026'



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 26





సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సింగరేణి సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ ఆదేశాల మేరకు సంస్థ చీఫ్ విజిలెన్స్ అధికారి బి.వెంకన్న జాదవ్, ఐఆర్‌టిఎస్ సూచనల మేరకు ఈ నెల 26.10.2026 నుండి 01.11.2026 వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లు, సింగరేణి సూపర్ బజార్ లు సింగరేణి విధ్యా సంస్థలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుతు ంది. అందులో భాగంగా సోమవారం న సింగరేణి ప్రధాన కార్యాలయము లో జిఎం(ఈడఎం) విజిలెన్స్ ఎస్.వి.మురళీధర రాజు అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిఎం(సేఫ్టీ) కే.సాయి బాబు, జిఎం(ఈడ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ కె. రామ్మోహన్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది "నిజాయితీతో సంవృద్ధి" అనే నివాదంతో 26.10.2026 నుండి 01.11.2026 వరకు సింగరేణి వ్యాప్తముగా అన్ని ఏరియాల గనుల్లో, విభాగాలలో కార్యాలయాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు జరుపుకుంటున్నాం అని, ఉక్కుమనిషి, స్వతంత్ర భారత తొలి హోమ్ శాఖా మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సంధర్భముగా ప్రతీ ఏడాది ఈ విజిలెన్స్ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించుకు ంటున్నామని తెలిపారు. విజిలెన్స్ విభాగం కూడా సింగరేణి సంస్థలో అంతర్భాగమని, ఇది సంస్థలో శ్రేష్టతని తీసుకురావటానికి కృషి చేస్తుంది అని మనం మన చేసే ప్రతీ పనిలో నీతి నిజాయితీ, పారదర్శకత అవసరంమరియు దాని ద్వారా సంస్థ,రాష్ట్రం దేశం కూడా అభివృద్ధి చెందుతుని అని అన్నారు. సంస్థ లో అందరూ నిబద్దతతో పని చేయటం ద్వారా సంస్థ భవిష్యత్తు అభివృద్ధిలో భాగస్వామ్యాలు అవుతారని, అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీతో జీవనం సాగించట వలన శారీరక మానసిక ఆరోగ్యం ను ఇస్తుంది అని తెలిపారు. ఉద్యోగులకు ఏమైనా ఫిర్యా దులు/సమస్యలు ఉంటే ఎవరూ కూడా మధ్యవ ర్తులను ఆశ్రయించి తాము కష్ట పడి సంపాదించిన సొమ్మును వృధా చేసుకోవద్దని, ఏ సమస్య అయిన కంపనీ నియమ నిబంధనలు అనుసరించి పరిష్కరిం చబడుతాయని తెలిపారు. ఎవరైనా ఉద్యోగులు మధ్య వర్తులను ఆశ్రయించినా లేదా మధ్యవర్తులుగా వ్యవహరించినా అట్టి వారిపై యజమాన్యం కఠిన చర్యలు తీసుకొనబడును. అవినీతికి వ్యతిరేక ప్రచా రం లో భాగముగా జరిగే ఈ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని సంస్థలోని ఉద్యోగులందరూ నిబంధనల మేరకు పనిచేస్తూ తమ విధులను నిజాయితీగా, పారదర్శక ముగా, అంకితభావముతో నిర్వహించాలని, సంస్థలో ని ఉద్యోగులు తమ చుట్టు ప్రక్కల జరిగే అవినీతి, అక్రమం, అధికార దుర్వినియోగం వంటివి పసిగట్టి ఉదాసీన వైఖరి చూపకుండా, సంబంధిత ఉన్నతాధి కారులకు దృష్టికి తీసుకొచ్చి అవినీతి కార్యకలాపాలను ప్రారంభదశలోనే అరికట్టే విధంగా కృషి చేయాలని కోరారు. విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదులు చేసే సమయం లో వారి పేరు చిరునామాలను పొందు పరచాలని అట్టి వారి పేర్లను గోప్యముగా ఉంచబడ తాయని తెలిపారు. పేరు చిరునామాలు లేని ఫిర్యా దులను పరిగణలోకి తీసుకోబడవని తెలిపారు. అనం తరం అడిషనల్ మేనేజర్ విజిలెన్స్ ఎస్‌డి షాకీర్ మొహినుద్దీన్ విజిలెన్స్ ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. జిఎం(ఈడఎం) విజిలెన్స్ ఎస్.వి .మురళీధర రాజు అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమ ములో ముఖ్య అతిధిలుగా జిఎం(సేఫ్టీ) కే.సాయి బాబు, జిఎం(ఈడఎం) సెంట్రల్ వర్క్ షాప్ కె. రా మ్మోహన్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి రమణ మూర్తి, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎస్.పి తాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ జనరల్ సెక్రటరీ ఆర్.కేశవ రావు, విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది, సింగరేణి ప్రధాన కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

వెంకటేశ్వర స్వామి బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలి

-అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) అక్టోబర్, 26



సోమవారం భూపాలపల్లి ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి దేవాదాయ, పంచాయతి రాజ్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యుఎస్, వైద్య, రవాణా, పోలీస్, అగ్నిమాపక, అటవీశాఖ ల అధికారులతో జాతర ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 23 నుంచి 27 వరకు నిర్వహించనున్న రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి భూగులోని జాతర మహోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. జాతర నిర్వహణకు సమయం తక్కువగా ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. గతంలో మంజూరైన కోనేరు బావి, శాశ్వత కల్యాణ మండపం నిర్మాణం, విద్యుత్తు లైట్లు, పైప్‌లైన్, మెట్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 8.75 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జాతరకు వచ్చే రహదారులను మరమ్మతు చేసి భక్తుల రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దాలన్నారు. జాతర ప్రాంతంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతుల కోసం అవసరమైన ప్రతిపాదనలను ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. రూ.4 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అవసరమైన 2.5 ఎకరాల అటవీ భూమిని రెవెన్యూ భూమితో మార్పిడి చేసి కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని, అటవీ భూముల మళ్లింపునకు సంబంధించిన త్రీడీ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా వారం రోజుల్లోగా చర్యలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు కొండపైకి వెళ్ళడానికి అనువుగా వెదురు తడికలతో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. మన జిల్లాతో పాటు ఇతర జిల్లాలు నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ పథకాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ వంటి పనులను ముందస్తుగానే చేపట్టాలని తెలిపారు. జాతర సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలన్నారు. జాతర ప్రాంతానికి చేరుకునే మార్గాల్లో రహదారుల మరమ్మతులు, భక్తుల రాకపోకలకు అవసరమైన ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి శాఖకు నిర్దిష్ట బాధ్యతలు కేటాయించుకుని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమష్టి కృషితో బిగులోని జాతర మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా ఆర్టీసీ, పోలీస్, దేవాదాయశాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి స్టాళ్లు ఏర్పాట్లుకు మార్కింగ్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, దేవాలయ ఈఓ శ్రీనివాస్, పంచాయతి రాజ్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యుఎస్, వైద్య, రవాణా, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి నేరాల నిందితుడిపై పీడీ యాక్ట్...!!

-64 కేసుల్లో నిందితుడిగా ఉన్న 'గజదొంగ'పై సైబరాబాద్ పోలీసుల చర్య

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, అక్టోబర్ 26:



వరుసగా ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతున్న నిందితుడిపై సైబరాబాద్ పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. సురారం కాలనీకి చెందిన దేరంగుల రవి అలియాస్ గజ అలియాస్ గజదొంగను నిర్బంధిస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు అతడిని మేడ్చల్ జిల్లా చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నిందితుడు దోపిడీలు, ఇళ్లలో చోరీలు, స్నాచింగ్‌లు, బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఒంటరిగా వెళ్తున్న వారిని, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లోని ఇళ్లలో నివసించే వారిని లక్ష్యంగా చేసుకుని కత్తులు, ఇతర మారణాయుధాలతో బెదిరించి విలువైన వస్తువులను బలవంతంగా లాక్కునేవాడని పేర్కొన్నారు. చోరీలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై దాడులకు పాల్పడినట్లు వెల్లడించారు. రాత్రి వేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, తలుపులు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను దొంగిలించేవాడని పోలీసులు తెలిపారు. పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను సైతం అపహరించినట్లు పేర్కొన్నారు. 2008 నుంచి 2026 వరకు అతడిపై మొత్తం 64 క్రిమినల్ కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. సురారం పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించగా, నేర కార్యకలాపాలను నియంత్రించేం దుకు తాజాగా పీడీ యాక్ట్ కింద నిర్బంధించినట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ తెలిపింది.

ఉమ్మడి జిల్లా బాలికల హ్యాండ్ బాల్ జట్టు ఎంపికకు విశేష స్పందన.

- హాజరైన 60 మంది క్రీడాకారిణులు.





కరీంనగర్ అక్టోబర్ 25 తెలంగాణ పత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. సోమవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 60 మంది క్రీడాకారిణులు హాజరయ్యారు. ఈ పోటీలను మాస్టర్ అథ్లెటిక్స్ అంతర్జాతీయ క్రీడాకారుడు జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలం లక్ష్మణ్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలతోనే నూతన క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. ప్రతిభను చాటేందుకు ఈ పోటీలు మంచి అవకాశం అన్నారు. క్రీడాకారిణులకు సరైన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే రాష్ట్ర జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించగలరని అన్నారు. జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసర వేణి లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లాలో హ్యాండ్ బాల్ క్రీడాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామీణ ప్రాంతాలలో శిక్షణ శిబిరాలను నిర్వహించి క్రీడాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి విజేతలుగా నిలవాలన్నారు. అనంతరం బాలికలకు హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన బాలికలను ఈనెల 31 నుంచి నవంబర్ 2 వ తేదీ వరకు ఖమ్మంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనే ఉమ్మడి బాలికల జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈ పోటీల నిర్వహణలో కోచ్ లు వెంకటేష్, ప్రభాకర్ ముఖ్య భూమిక పోషించగా, ఫిజికల్ డైరెక్టర్లు అమరేందర్, శివాజీ, సాయి విజయ్, సంపూర్ణ విజయ్, సీనియర్ క్రీడాకారులు రమేష్, జయంత్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక

గంభీరావుపేట్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎస్సీ కోటాలో నాకు అవకాశం కల్పించండి

-అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ అబ్జర్వర్ శరత్ జీ కి వినతి పత్రం అందజేసిన జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్యాల రాజ్ వీర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించాలని జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మల్యాల రాజవీర్ ఆదివారం రోజున (ఓట్ బచావో దేశ బచావో) నినాదంకై నవంబర్ 1 న చలో ఢిల్లీ కార్యక్రమ సన్నాహక సమావేశానికి కేంద్రానికి విచ్చేసిన ఎఐసిసి అబ్జర్వర్ శరత్ కు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ (ఎస్ఐఆర్) ఇన్చార్జి కూన శ్రీశైలం గౌడ్ కు వినతి పత్రం అందజేశారు మార్కెట్ కమిటీ ప్రారంభ ఏర్పాటు నుండి నేటి వరకు జరిగిన పరిస్థితులు గంబీరావుపేట గ్రామానికి చెందిన వ్యక్తికి ఇంతవరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రాకపోవడం అంతేకాక ఇంతవరకు ఎస్సీ కులానికి చెందిన వ్యక్తులకు మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం రానందున అట్టి అవకాశాన్ని తనకు ఇవ్వవలసిందిగా విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది అని తెలిపారు

దళితుల సమాధులు ధ్వంసం, స్మశాన వాటికను ఆక్రమణ



మాడుగులపల్లి//నల్గొండ//అక్టోబర్ 26:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా, మాడలపల్లి మండలం, చిరుమర్తి గ్రామంలోని సర్వే నంబర్ 318లో ఉన్న 3 ఎకరాల 26 గుంటల భూమిలో మాల కులస్తులకు చెందిన స్మశాన వాటికలో సమాధులు ధ్వంసం చేసిన ఈ ఘటన గ్రామంలో ఆదివారం చోటుచేసుకున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐతో పాటు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, తహసీల్దార్‌లకు బాధితులు దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. స్మశాన వాటికలో సమాధులను ధ్వంసం చేసిన ఘటనపై విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాల కుల పెద్ద మద్దెల సైదులు, ఉపమాల తాళ్లపల్లి మిన్నయ్య, నామ లక్ష్మయ్య, బొల్లెద్ నాగరాజు, నామ పిచ్చయ్య, పేరం రమేష్, తాళ్లపల్లి సత్యనారాయణ 1వ వార్డు మెంబర్తో పాటు పలువురు మాల కులస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కళా సాంస్కృతిక పోటీలకు భానుజ్ఞ ఎంపిక

ధర్మసాగర్, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ బాలికల పాఠశాలకు చెందిన ఎం. భానుజ్ఞ జానపద నృత్య విభాగంలో జిల్లా స్థాయి లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఇదే పోటీల్లో క్రాఫ్ట్ విభాగంలో ధనలక్ష్మి తృతీయ స్థానం సాధించింది.పీఎం శ్రీ ఆర్ట్ అండ్ కల్చరల్ ప్రోగ్రామ్ (సి-448)లో భాగంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు నవంబర్ 4న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావులు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఆయా



శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేలా యాసంగి సాగు ప్రణాళిక

-ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

-మల్లారం రైతు వేదికలో ప్రత్యేక సమీక్ష సమావేశం

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 26

దమ్మపేట: ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో యాసంగి పంటల సాగులో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించాలని అశ్వారావుపేట శాసనసభ్యుడు జారె ఆదినారాయణ సూచించారు. దమ్మపేట మండలం మల్లారం రైతు వేదికలో యాసంగి సాగు ప్రణాళికపై ప్రత్యేక అవగాహన, సమీక్ష సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు.

గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల అధికారులు గ్రామ



పంచాయతీల వారీగా రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులు, ఆత్మ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని కోరారు.

రైతు వేదికల అభివృద్ధికి ప్రతిపాదనలు

ఆత్మ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు మాట్లాడుతూ రైతు వేదికల్లో అవసరమైన కనీస సౌకర్యాల కల్పనకు రైతు వేదికల వారీగా అంచనాలు రూపొందించి సమర్పించాలని తెలిపారు. వాటి ఆధారంగా ఎమ్మెల్యే ద్వారా తగిన నిధుల మంజూరుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

పంటల నమోదు పూర్తి చేయాలి

వ్యవసాయ సహాయ సంచాలకుడు రవికుమార్ మాట్లాడుతూ రైతుల నమోదు, పంటల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో యాసంగిలో వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు.

అధికారులు, ఆత్మ ప్రతినిధుల పాల్గొనడం

ఈ సమావేశంలో ఉద్యానవన, విద్యుత్తు, పశు సంవర్ధక, సాగునీటి శాఖల అధికారులు, వి.బి.జి. రామ్ జీ అధికారులు, అశ్వారావుపేట డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసరావు, వినయ్, అరుణ్‌బాబు, అనూష, ఆత్మ డైరెక్టర్లు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్ పోటీల్లో అక్కెనపల్లి విద్యార్థిని సత్తా

-జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం..

-రాష్ట్ర స్థాయి పోటీలకు జీల రక్షిత ఎంపిక

నంగునూరు, అక్టోబరు 26(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన మాక్ పార్లమెంట్ పోటీల్లో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, విద్యార్థిని జీల రక్షిత ప్రతిభ చాటింది. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. రక్షిత సాధించిన ఈ విజయం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంచింది. సభా నిర్వహణ, చర్చలు, ప్రజా సమస్యలపై అభిప్రాయ వ్యక్తీకరణ, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పోటీల్లో రక్షిత తన ప్రతిభను చాటుకుంది. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం





విశేషం. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేశ్ రక్షితను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని సాధించిన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య, సీనియర్ అధ్యాపకులు డా.ఎస్. శ్రీనివాస్, సోషల్ విభాగం అధ్యాపకులు ఏ. శ్రీనివాస్, కె.రవీందర్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, సి.హెచ్. రజని, నర్సయ్య, ప్రభాకర్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంద జానయ్య మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెరుగుతాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రక్షిత ఇదే ఉత్సాహంతో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రక్షిత సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిని ఇస్తుందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఆకాంక్షించారు.

మంత్రి సీతక్క చొరవతో మంగపేట--కటాపూర్ డబుల్ రోడ్డు

-రూ.16 కోట్లతో 18 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం

మంగపేట, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):

మంగపేట మండలం నుంచి కటాపూర్ వరకు రూ.16 కోట్ల అంచనా వ్యయంతో 18 కిలోమీటర్ల మేర చేపడుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మశిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంత్రి సీతక్క చొరవతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం పట్ల కోమటిపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా మశిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు



కల్పించడమే లక్ష్యంగా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. మంగపేట నుంచి కటాపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజల రాకపోకలు సులభతరమవుతాయని, వ్యాపార, రవాణా రంగాలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తయ్యేలా గ్రామస్తులు అధికారులకు, సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై కోమటిపల్లి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దమేర సారయ్య, కారుపోతుల నర్సయ్య, ఉడుగుల నర్సయ్య, దమేర లింగమ్మ, ఎదునూరి నర్సయ్య, రవి రెడ్డి, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా నాయకులు కారుపోతుల మణివర్మ, మల్యాల నరేష్, బుర్గుల సతీష్, మేడిద సతీష్, పోదేం నగేష్ తదితరులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

' ఓట్ బచావో -- దేశ్ బచావో ' అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాద్ (జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక) :

ఓటర్ల జాబితా నుండి పెద్ద ఎత్తున ఓట్ల తొలగింపు, ఎన్నికల ప్రక్రియల్లో అక్రమాలకు వ్యతిరేకంగా భారత జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2026 లో దేశవ్యాప్తంగా ప్రారంభమైన భారీ నిరసన ఉద్యమం సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకులు అవినాష్ పాండే ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ బచావ్ – దేశ్ బచావ్ '('ఓటు హక్కులను కాపాడండి -- దేశాన్ని రక్షించండి') కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ హాజరయ్యారు. ప్రధాన

ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌తో పాటు, ఓటు హక్కుల పరిరక్షణ, దేశంలో లౌకికవాదాన్ని కాపాడేందుకు పార్టీ చేపడుతున్న పోరాటంపై ఈ సందర్భంగా నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల ప్రాధాన్యతపై కాంగ్రెస్ నాయకులు తమ వైఖరిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్యే గణేష్, డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గంభీరావుపేటలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో వాల్మీకి (బోయ) సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ హాజరయ్యారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మల్లుగారి పద్మ. మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి గొప్ప మహనీయుడని, అటువంటి మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు



వాల్మీకి (బోయ) సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి సేవలను గుర్తించి, ప్రతి రామాలయంలో (గుడిలో) వాల్మీకి మహర్షి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నదే తమ సంఘం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని, ఆయన చేసిన సేవలను గుర్తించి తగిన గౌరవం కల్పించాలని కోరారు. అలాగే మమ్ములని ఎస్టీ జాబితాలో చేర్చాలని నిన్ను పోరాటాలు చేసిన ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన చేస్తాము అని చెప్పుడే కానీ ఏ ప్రభుత్వం మమ్ములను ఎస్టీ జాబితాలో చేర్చడం లేదు ఇకనైనా ఇప్పటికైనా మనసు మార్చుకొని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో మూడో వార్డు సభ్యుడు ఎగదండి స్వామి, అధ్యక్షులు మండ్ల బాలరాజు, సంఘ సభ్యులు నారాయణ, మండ్ల లక్ష్మణ్, సుభాష్, పెంటయ్య, కిష్టయ్య, రవి, లింగం.సాకేత్.దినేష్. ఆనంద్. అజయ్ నర్సయ్య, సుజాత, పుష్పల, లక్ష్మి, రామవ్వ ఎల్లవ్వ. నాయకవ్వ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు సీఐటీయూ పోరుబాట

–నాలుగు లేబర్ కోడ్ల రద్దు.. కనీస వేతనం రూ.42 వేలు ఇవ్వాలని డిమాండ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక)

కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, కార్మికులందరికీ నెలకు కనీస వేతనంగా రూ.42,000 చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు, రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన బహుళ రోజుల ధర్నా రెండో రోజు ఉత్సాహంగా కొనసాగింది. ఈ ఆందోళనలో అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, రవాణా రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన



కార్మికులు ఏకతాటిపైకి వచ్చి తమ సమస్యల పరిష్కారం కోసం నినదించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు, రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను గుర్తించి, వారి జీవన పరిస్థితులను మెరుగుపరిచే విధంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. కార్మికులకు న్యాయమైన వేతనాలు అందించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు.

ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా అమలు చేయాలి

కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని, ప్రమాద బీమా అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు సామాజిక భద్రత కల్పించి, వారి కుటుంబాలకు భరోసా ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కనీస వేతనాల పెంపు, కార్మిక సంక్షేమం, హక్కుల పరిరక్షణ వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్మికుల ఐక్యతతోనే న్యాయమైన హక్కులను సాధించగలమని పేర్కొంటూ, తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సీఐటీయూ నాయకులు స్పష్టం చేశారు.

కల్వకుర్తిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

–ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక:

కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఏడ్మా సత్యం ఆధ్వర్యంలో పట్టణంలోని ᵀ== కాంప్లెక్స్లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొని .



సమావేశంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ, ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాచరణ, BRS పార్టీ సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయిలో ఎన్నికల సన్నద్ధతపై జిల్లా, మండల స్థాయి నాయకులతో సమగ్రంగా చర్చించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , వివిధ మండల ల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవితానికి యోగ జీవనశైలిలో భాగం చేసుకోవాలి

–ప్రతినిత్యం యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేలింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 26.

ఆరోగ్యకరమైన జీవనానికి యోగా ఎంతో అవసరం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి. జగదీశ్వర్ గౌడ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్కులో తొమ్మిదేళ్లుగా నిరంతరాయంగా ఉచిత యోగా శిక్షణ నిర్వహిస్తున్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి. జగదీశ్వర్ గౌడ్, బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. గుల్మోహర్ పార్కులో ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ తమ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా 30 నుంచి 60 నిమిషాల వరకు యోగా, ప్రాణాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు. చిన్న తనం నుంచే యోగాపై అవగాహన పెంచుకుంటే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని అన్నారు. బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ, యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, శరీరాన్ని, మనసును సమతుల్యంగా ఉంచే గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక చురుకుదనం పెరుగుతాయని, ఒత్తిడిని నియంత్రించుకోవడానికి, ఏకాగ్రతను మెరుగుపరుచు కోవడానికి, ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించడానికి దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో పని ఒత్తిడి, ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి కారణంగా అనేకమంది ఆరోగ్య సమస్యలను



ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో యోగా, ధ్యానం, ప్రాణాయామం, సమతుల్య ఆహారం, తగినంత నిద్రకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. “ఆరోగ్యమే మహాభాగ్యం -- యోగా మన జీవితానికి వరం” అని పేర్కొంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజువారీ జీవితంలో యోగాకు సమయం కేటాయించాలని పిలుపునిచ్చారు.

తొమ్మిదేళ్లుగా ప్రజల ఆరోగ్యం కోసం యోగా గురువుల సేవలు

గుల్మోహర్ పార్కులో గత తొమ్మిదేళ్లుగా ప్రతిరోజూ ఉదయం ఉచితంగా యోగా శిక్షణ అందిస్తున్న యోగా గురువులు నూనె సురేందర్ జీ, గారెల వెంకటేష్ జీ సేవలను బేరి రామచందర్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా తమ విలువైన సమయాన్ని కేటాయిస్తూ, ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు యోగాను నేర్పిస్తున్న గురువుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యోగా గురువుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ప్రతి కాలనీలో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యోగా గురువులు నూనె సురేందర్ జీ, గారెల వెంకటేష్ జీ మాట్లాడుతూ, యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెంపొందుతాయని తెలిపారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడిని నియంత్రించుకోవడానికి, శరీర సౌలభ్యాన్ని పెంచుకోవడానికి, నిద్ర నాణ్యతను మెరుగుపరుచుకోవడానికి సహాయపడుతుందని వివరించారు. యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన వంటి సాధనలను సరైన పద్ధతిలో నేర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ శారీరక సామర్థ్యానికి అనుగుణంగా సాధన చేయాలని సూచించారు. మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహాతో యోగాను కొనసాగించాలని తెలిపారు. యోగా వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని, ఆరోగ్యకరమైన జీవనశైలికి సహాయక సాధనమని వివరించారు.

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యం

యోగా అనేది వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే సాధన అని, చిన్నారుల నుంచి పెద్దల వరకు తమకు తగిన విధంగా యోగా నేర్చుకోవాలని నాయకులు సూచించారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు కూడా మంచి అలవాట్లను పరిచయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, ఎమ్మెల్యేగా పోటీ చేసిన నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్, బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్తో పాటు యోగా శిక్షకులు, నేతాజీ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళా సోదరీమణులు, యువజన నాయ కులు, చిన్నారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. యోగా చేద్దాం -- ఆరోగ్యంగా జీవిద్దాం -- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం

యాసంగి లో వరి పంటకు బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి-ఏవో భాస్కర్

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 25



ఓదెల: ప్రస్తుత సూపర్ ఎల్ నినో ప్రభావం వలన, భూగర్భ జల మట్టం తగ్గిపోతుంది, బోర్లు, బావులలో నీరు ఉండదు, జల విద్యుత్ ఉత్పత్తి ఉండదు, ప్రాజెక్ట్ ల ద్వారా పంటలకు నీటి సరఫరా ఉండదు. కాబట్టి రైతు సోదరులు, ఈ యాసంగి సీజన్ లో అధిక నీటి వినియోగం చేసుకునే వరి పంటకి బదులు గా తక్కువ నీటి తో పండే స్వల్ప కాలిక ఆరు తడి పంటలు అయిన నువ్వులు, పెసలు, కందులు, మినుములు, మొక్కజొన్న, వేరు శనగ, శనగ, వివిధ రకాల కూరగాయల పంటలు సాగు చేయాలి అని మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ మండల రైతులకు విజ్ఞప్తి చేశారు. సూపర్ ఎల్ నినో వలన అత్యంత తీవ్రమైన కరువు పరిస్థితులు ఉంటాయి. కాబట్టి రైతులు పొదుపు నీటి వినియోగం తో పండే పంటల వైపు దృష్టి పెట్టాలని కోరారు. రైతు సోదరులు ఆరు తడి పంటలు కాకుండా వరి పంట వేసి ఆర్థికంగా నష్టపోవద్దు అని కోరారు. ఈ యాసంగి లో ఆరు తడి పంటలు వేయడం వలన, పంట మార్పిడి చేయడం తో పప్పు దినుసు పంటల వలన ఆదాయం తో పాటు భూసారం పెరిగి, నేల ఆరోగ్యంగా ఉంటుంది అని తెలిపారు. తర్వాత వచ్చే ఖరీఫ్ పంటలకు సారవంతమైన నేలలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతు సోదరులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి అని కోరారు.

మానవత్వానికి మారుపేరు కేటీఆర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగేలగూడెం కాలనీకి చెందిన ఎగదండి మేఘన ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడంతో, వారి ఆరోగ్య పరిస్థితిని కేటీఆర్ దృష్టికి స్థానిక బిఆర్ఎస్ నాయకులు తీసుకెళ్లారు విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన కేటీఆర్ మేఘన ఆరోగ్యానికి సంబంధించిన ఆపరేషన్ ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, ఆప్యాయతతో స్పందించి భరోసా కల్పించిన కేటీఆర్ కి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి స్పందించే మనసున్న నాయకుడు కేటీఆర్ అంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారుద.

ఎస్ఐఆర్ పురోగతి, క్లెయిమ్స్ అభ్యంతరాలపై సమీక్ష

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



కామారెడ్డి ,అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పురోగతితో పాటు క్లెయిమ్స్ , అభ్యంతరాల స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్, సంబంధిత అధికారులకు నిర్దేశించిన మార్గదర్శకాలు మరియు సూచనలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఎన్. వై. గిరి, ప్రో డిప్యూటీ కలెక్టర్ శ్రీ రవితేజ, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీ రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఏకంగా కలెక్టర్ పేరుతోనే ఫేక్ ఐడీలు

-ఫిర్యాదు చేసిన పాలనాధికారి



కామారెడ్డి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సోషల్ మీడియా సైబర్ నేరగాళ్లకు వేదికగా మారింది. ఈ వేదికగా అమాయక ప్రజలతో పాటు అధికారులు, రాజకీయ నాయకులను సైబర్ ఉచ్చులోకి లాగుతున్నారు. ఇటీవల సోషల్ మీడియా ప్లాట్ఫార్మ్ లో ఫేక్ ఐడీలతో అకౌంట్స్ క్రియేట్ చేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు.

కామారెడ్డి కలెక్టర్ పేరిట

తాజాగా కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేరు మీద ఫేక్ ఐడీలను సృష్టించారు. వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్లలో ఫేక్ ఐడీలు సృష్టించి వైరల్ చేస్తున్న విషయాన్ని కలెక్టర్ గ్రహించారు. నష్టం జరగకముందే స్పందించిన ఆయన వెంటనే దేవునిపల్లి పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టుగా తెలుస్తోంది. కలెక్టర్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు ఫేక్ ఐడీ క్రియేట్ చేసిన వారి వివరాలు గుర్తించే పనిలో పడ్డారు. ఈ ఫేక్ ఐడీల ద్వారా కలెక్టర్ పేరు చెప్పి పలువురికి మెసేజ్లు పెట్టి డబ్బు డిమాండ్ చేసే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. సాధారణంగా సైబర్ నేరగాళ్లు అధికారుల పేర్లతో ఫేక్ ఐడీలు సృష్టించి, వారి సన్నిహితులకు, ఉద్యోగులకు మెసేజ్ లు పంపి డబ్బు వసూలు చేయడం, వ్యక్తిగత సమాచారం సేకరించడం చేస్తుంటారని పోలీసులు చెబుతున్నారు. కలెక్టర్ విషయంలోనూ అదే జరిగే అవకాశం ఉండటంతో ఆయన ముందుగానే స్పందించడం సరైన నిర్ణయమని పోలీసు వర్గాలు అంటున్నాయి.

బాలికను దూషించడంపై ప్రశ్నించిన బాలుడిపై దాడి

-కుర్వగూడలో ఘటన.. నిందితుడిని రిమాండ్కు తరలించిన షాబాద్ పోలీసులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)



బాలికను అసభ్య పదజాలంతో దూషించడాన్ని ప్రశ్నించిన ఆమె సోదరుడిపై చెక్క కర్రతో దాడి చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా,షాబాద్ మండలం కుర్వగూడ గ్రామంలో కలకలం రేపింది. ఈ ఘటనలో గాయపడిన బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. అక్టోబర్ 24న కుర్వగూడ గ్రామానికి చెందిన ఓ బాలిక నిందితుడి ఇంటి ముందు నుంచి వెళ్తుండగా, అతడు ఆమెను అసభ్య పదజాలంతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని బాలిక సోదరుడు ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వాగ్వాదం తీవ్రం కావడంతో నిందితుడు సమీపంలో ఉన్న చెక్క కర్రతో బాలుడి తలపై, ఎడమ చెంపపై దాడి చేసినట్లు ఫిర్యాదులో వెల్లడించారు. దీంతో బాలుడికి గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని షంషాబాద్లోని అర్కాన్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఫిర్యాదుతో కేసు నమోదు


బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

శాంతిభద్రతలకు సహకరించాలి

ప్రజలు వ్యక్తిగత వివాదాలను ఘర్షణలకు దారితీయకుండా చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని షాబాద్ పోలీసులు సూచించారు. ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు పాల్పడవద్దని, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలకు టీవీని అందజేసిన సర్పంచ్ వార్డు సభ్యులు

కామారెడ్డి, అక్టోబర్ 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండమండలం లోని సీతారాంపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులందరూ కలిసి సోమవారం టీవీ ని అందజేశారు. విద్యార్థులకు డిజిటల్ క్లాసుల నిర్వహణకు, జూమ్ మీటింగ్ లకు వీడియో క్లాసులకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ టీవీ ని అందజేసినట్లు సర్పంచ్ నత్తి సంజీవ్ తెలిపారు అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థులకు సరఫరా చేసిన బూట్లను కూడా సర్పంచ్ సంజీవ్ అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తాద్రి సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమం లో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు శర్మ, జ్యోతి ,రామరాజు ఉపసర్పంచ్ పద్మ, వార్డ్ సభ్యులు రాజిరెడ్డి, స్వామిగౌడ్, నవీన్,స్వప్న,శ్యామల లక్ష్మీ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా హంగర్గలో మహర్షి వాల్మీకి జన్మదిన వేడుకలు

-సర్పంచ్ ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో.

తెలంగాణ పత్రిక అక్టోబర్ 26.





ముదిరాజ్ కులస్తులు తమ పిల్లల ఉన్నత విద్యకు ప్రాధాన్యమిస్తూ వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని నిజామాబాద్ నగర మేయర్ కరాటే ఉమా రాణి రమేష్ పిలుపునిచ్చారు.భవిష్యత్తులో బాన్సువాడ ఎమ్మెల్యే పీఠం ముదిరాజులదేనని.ఐక్యతతోనే ముదిరాజులు రాజకీయంగా,ఆర్థికంగా అభివృద్ధి చెందగలరని నిజా మాబాద్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షు డు కరాటే రమేష్ పేర్కొన్నారు.సోమవారం పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల లో నిజామాబాద్ నగర మేయర్ కరాటే ఉమారాణి రమేష్ ముదిరాజ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజర య్యారు.ఈ సందర్భంగా వారు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంత రం నగర మేయర్ కరాటే ఉమారాణి రమేష్,పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ. ముదిరాజు లు విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని. విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు.రాజకీయ పార్టీలు వేరైనా కుల సంక్షేమం విషయంలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. మహర్షి వాల్మీకి, పండుగ సాయన్న జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిం చడం ముదిరాజులకు దక్కిన గౌరవమని వారు పేర్కొన్నారు. అదేవిధంగా అమరవీరులు పోలీస్ కిష్టయ్య జయంతి,వర్ధంతి వేడుకలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ వర్గంలోకి మార్చాలని.మత్స్యశాఖలో ప్రతి ముదిరాజ్కు సభ్యత్వం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో 46 వేల మందికి పైగా ముదిరాజ్ జనాభా ఉందని.భవిష్యత్తు రాజకీయాల్లో ముదిరాజులు కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.కుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయు తంగా పనిచేయాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్ర మంలో హంగర్గ సర్పంచ్ నీరడి ఉదయ భాస్కర్,ఎంపీడీవో చందర్ నాయక్, ఉపసర్ప ంచ్ దుర్కి గోపి,పోతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్యా రాణి హన్మండ్లు,గ్రామ పెద్దలు అశోక్ దేశా య్,రిటైర్డ్ ఆర్మీ జవాన్ గంగాధర్ ముదిరాజ్,జిల్లా ముదిరా జ్ సంఘం ఉపాధ్యక్షులు నీరడి గంగాధర్,డి.సాయిలు, భీమసాయిరెడ్డి,హంగర్గ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షు లు పీట్ల బాబురావు,ఉపాధ్యక్షులు పంజా నర్సింలు, ఉమ్మడి కోటగిరి,పోతంగల్ మండలాలకు చెందిన ముదిరాజ్ ప్రతి నిధులు కప్ప గణేష్ ముదిరాజ్, ఎన్.గంగాధర్ ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్, ఉత్తమ్ ముదిరాజ్ అలాగే ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘం ప్రతినిధులు,హంగర్గ గ్రామ ముదిరాజులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీలకు జరుగుతున్న అన్యాయాలను తెలుసుకునేందుకు తీన్మార్ మల్లన్న పాదయాత్ర

-కల్వకుర్తి నుంచి చారకొండ మండలం వరకు 25 కిలోమీటర్ల పాదయాత్ర.. బీసీలంతా ఐక్యంగా ఉండాలని పిలుపు

లితెలంగాణ పత్రిక చారకొండ అక్టోబర్ 26:



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కల్వకుర్తి నుంచి నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండలం వరకు సుమారు 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో పలువురు బీసీ నాయకులు పాల్గొని, గ్రామాల్లో బీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వివిధ రంగాల్లో తమకు జరుగుతున్న అన్యాయాలను తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, బీసీలు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాజకీయ, సామాజిక రంగాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం, గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలంటే ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా రెడ్డి సామాజిక వర్గ ఆధిపత్యం కొనసాగుతోందని తీన్మార్ మల్లన్న విమర్శించారు. బీసీలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని, రాజకీయంగా చైతన్యవంతులై తమ గొంతును బలంగా వినిపించాలని సూచించారు.పాదయాత్ర సందర్భంగా బీసీ నాయకులు, ప్రజలు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను వివరించగా, బీసీలకు న్యాయం జరగాలంటే సంఘటిత పోరాటం అవసరమని ఆయన తెలిపారు.బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని తీన్మార్ మల్లన్న సందేశమిచ్చారు. బీసీల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, వారి హక్కుల సాధన కోసం చైతన్యం కల్పించడం పాదయాత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సోమవారం రోజున కల్వకుర్తి నుండి చారకొండ వరకు పాదయాత్ర చేసి అనంతరం చారకొండలో బస చేసి మంగళవారం రోజున చారకొండ నుండి దేవరకొండకు ప్రయాణం మొదలుపెడతాడు.

వ్యాపారి ఇంట్లో చొరబడి కర్రలతో దాడి

-మొబైల్ ఫోన్ వివాదంలో ముగ్గురి అరెస్టు.. న్యాయస్థానం ఆదేశాలతో రిమాండ్కు తరలింపు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక)



మొబైల్ ఫోన్ విషయంలో తలెత్తిన వివాదం దాడికి దారితీసిన ఘటనలో ముగ్గురు నిందితులను షాబాద్ పోలీసులు అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు వారిని జ్యుడీషియల్ రిమాండ్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 22న రాత్రి సుమారు 9 గంటల సమయంలో షాబాద్ మండలం నాగర్గూడలో ఈ ఘటన చోటుచేసుకుంది. రేగడి దోస్వాడ గ్రామానికి చెందిన వ్యాపారి ఆర్డా శ్రీనివాస్ రెడ్డి (38) ఇంట్లోకి అతని డ్రైవర్ ఖలీల్, ఖలీల్ బావమరిదులైన ఆదిల్ (23), అద్నాన్ (22) అక్రమంగా ప్రవేశించి కర్రలతో దాడి చేసినట్లు ఫిర్యాదు అందింది. ఈ ఘటనలో శ్రీనివాస్ రెడ్డితో పాటు దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆయన కుటుంబ సభ్యులు, సోదరుడు శేఖర్ రెడ్డి గాయపడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనపై ఫిర్యాదు అందుకున్న షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

దర్యాప్తు అనంతరం చర్యలు

కేసు దర్యాప్తులో భాగంగా ఖలీల్, ఆదిల్, అద్నాన్లను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్కు తరలించారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు పోలీసుల సూచన

వ్యక్తిగత వివాదాలు, చిన్నచిన్న సమస్యల కారణంగా ఘర్షణలకు దిగడం సరికాదని పోలీసులు సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని, ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు పాల్పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-ఇందిరమ్మ ఇళ్ల మార్కెట్, విజిబి--జీ రామ్ జీ పనులను వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 79 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, జిల్లా రెవెన్యూ అధికారి పాండు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మార్కెట్, విజిబి--జీ రామ్ జీ పనులను త్వరగా పూర్తి చేయాలి ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మార్కెట్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే విజిబి--జీ రామ్ జీ పథకం కింద చేపట్టిన పనులను ప్రతి చోటా 20 నుంచి 30 మంది కూలీలతో నిర్వహించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీలో చేరిన అంకుశపూర్ నవ చైతన్య యూత్ మాజీ అధ్యక్షులు గుర్రపు శంకర్ గౌడ్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) అక్టోబర్, 26



జయశంకర్ భూపాలపల్లి నియోజక వర్గం టేకుమట్ల మండలంలోని అంకుశాపూర్ గ్రామంలోని నవ చైతన్య యూత్ గ్రామ మాజీ అధ్యక్షుడు గుర్రపు శంకర్ గౌడ్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ చేరిక టేకుమాట్ల మండల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించడాని ఉపయోగపడుతుందని అన్నారు శంకర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో సిపిఐ ఎంఎల్ రాజకీయాలు నచ్చి పార్టీలోచేరుతున్నాను పార్టీ రాజ్యాంగానికి కట్టుబడి పార్టీ ఇచ్చే పిలుపులకు కార్యక్రమాలకు ఆందోళనలో ప్రచారంలో పాల్గొంటానని అన్నారు.

మహర్షి వాల్మీకి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి,అక్టోబర్ 26 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, ధర్మం, మానవతా సూత్రాలకు ప్రతీకగా



నిలుస్తుందని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి జీవితం, ఆయన బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజంలో నైతిక విలువలు, సమానత్వం, మానవతా భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. మహనీయుల జీవిత చరిత్రలు, వారి బోధనలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, (జెడ్పీ సీఈఓ) చందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, సహాయ బీసీ అభివృద్ధి అధికారి మామిండ్ల చక్రధర్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నీల నాగరాజు, ఎంబీసీ నాయకులు శ్రీనివాస్, జనార్ధన్, గణేశ్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో భయంతో సాగు వద్దా?

-కౌలు ముందే చెల్లించి.. పంట వేయొద్దంటే ఎలా బతకాలి?

-ప్రభుత్వ ఆదేశాలతో అయోమయంలో కౌలు రైతులు --- నష్టభారం ఎవరిది?

-ప్రభుత్వ సూచనలతో కౌలు రైతుల్లో ఆందోళన.. పెట్టుబడి పెట్టకముందే నష్టాల భయం!

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 26

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం పంటల సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తే, ఆ నిర్ణయం కౌలు రైతుల పాలిట శాపంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే ఎకరాకు రూ.35 వేల వరకు కౌలు చెల్లించి భూములు తీసుకున్న రైతులు ఇప్పుడు ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

కౌలు చెల్లించేశారు.. సాగు చేయకపోతే నష్టమే!

కౌలు రైతులు అప్పులు చేసి, చేతిలో ఉన్న సొమ్మును కూడబెట్టి ముందుగానే భూములకు కౌలు





చెల్లించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు అదనం. ఇలాంటి పరిస్థితుల్లో పంట సాగు చేయవద్దని ప్రభుత్వం సూచిస్తే, ఇప్పటికే చెల్లించిన కౌలు డబ్బులు ఎవరు తిరిగి ఇస్తారు? సాగు చేయకపోతే పెట్టిన కౌలు సొమ్ము నష్టపోవాల్సిందేనా? సాగు చేస్తే వర్షాలు పడక పంట దెబ్బతింటుందనే భయం వెంటాడుతోంది. సాగు చేసినా నష్టమే.. చేయకపోయినా నష్టమే అన్న దుస్థితిలో కౌలు రైతులు విలవిలలాడుతున్నారు.

ప్రభుత్వానికి సూచనలు ఇవ్వడం సులువు.. రైతుకు నష్టాన్ని భరించడం కష్టమా?

వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు సూచించడం సమంజసమే. కానీ, ఆ సూచనల వల్ల నష్టపోయే రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. సాగు చేయవద్దని చెప్పడం ఒక్కటే పరిష్కారం కాదు. ఇప్పటికే కౌలు చెల్లించిన రైతులకు పరిహారం ఏమిటి? పెట్టుబడి పెట్టేందుకు అప్పులు చేసిన రైతుల పరిస్థితి ఏమిటి? వారి కుటుంబాలను పోషించేది ఎవరు? అనే ప్రశ్నలకు సమాధానం ఎవరు చెప్తారూ అని రైతుల ప్రశ్నిస్తున్నారు.

కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియాన్ని క్రికెట్ అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతాం

-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి ,అక్టోబర్ 26 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియాన్ని క్రికెట్ క్రీడాభివృద్ధికి అనువుగా తీర్చిదిద్ది, స్థానిక యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రికెట్ క్రీడాకారులను తయారు చేయడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి జీవన్ రెడ్డి, హెచ్ సి ఏ సీఈఓ ఇంతియాజ్ ఖాన్‌లతో కలిసి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పరిశీలించారు. స్టేడియంలోని ప్రస్తుత సౌకర్యాలు, క్రికెట్ ప్రాక్టీస్‌కు అవసరమైన మౌలిక వసతులు, పిచ్ నిర్మాణం, ప్రాక్టీస్ నెట్స్ ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించి, క్రికెట్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ

కామారెడ్డి ప్రాంతంలో క్రీడలకు, ముఖ్యంగా క్రికెట్‌కు మంచి ఆదరణ ఉందని, స్థానిక యువతకు సరైన శిక్షణ, ఆధునిక సౌకర్యాలు అందిస్తే ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రతిభ ఉన్న విద్యార్థులు నాణ్యమైన క్రికెట్ శిక్షణకు దూరం కాకూడదని, వారికి స్థానికంగానే మెరుగైన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరాగాంధీ స్టేడియంలో క్రికెట్ సౌకర్యాల అభివృద్ధికి ప్రత్యేకంగా



దృష్టి సారిస్తున్నామని తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నేటి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన శిక్షణా వేదికలు లేక చాలామంది వెనుకబడుతున్నారని, అలాంటి పరిస్థితులను మార్చేందుకు అవసరమైన క్రీడా వసతుల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో క్రికెట్ ప్రాక్టీస్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రైవేట్ కోచ్‌ల నియామకం, మూడు ప్రాక్టీస్ నెట్స్ ఏర్పాటు, క్రికెట్ శిక్షణకు అవసరమైన సామగ్రి సమకూర్చడం వంటి చర్యలతో స్థానిక యువతకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా స్టేడియంలో నాణ్యమైన క్రికెట్ పిచ్ నిర్మాణం చేపట్టి, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు, అండర్-19 స్థాయి క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించేలా కృషి చేస్తామని అన్నారు. దీనివల్ల కామారెడ్డి యువ క్రీడాకారులకు పోటీ క్రికెట్‌పై అవగాహన పెరగడంతో పాటు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు మంచి అవకాశం లభిస్తుందని తెలిపారు. క్రీడా రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు, క్రీడా సంస్థల సమన్వయంతో ముందుకు వెళ్తామని షబ్బీర్ అలీ అన్నారు. ఇందిరాగాంధీ స్టేడియం కేవలం క్రీడా మైదానంగా మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ప్రతిభావంతులైన క్రికెటర్లను తయారు చేసే శిక్షణా కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు.

హెచ్సీఏ కార్యదర్శి జీవన్ రెడ్డి మాట్లాడుతూ

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సూచనల మేరకు కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో వారం రోజుల్లోగా ప్రైవేట్ క్రికెట్ కోచ్‌లను నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్రికెట్ ప్రాక్టీస్ కోసం మూడు నెట్స్ ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన క్రికెట్ సామగ్రిని స్టేడియానికి అందజేస్తామని చెప్పారు. త్వరలో నిర్వహించనున్న హెచ్ సి ఏసమావేశంలో కామారెడ్డి స్టేడియంలో క్రికెట్ పిచ్ నిర్మాణం, స్టేడియాన్ని హెచ్సీఏ ఆధీనంలోకి తీసుకుని నిర్వహణ చేపట్టడం వంటి అంశాలపై చర్చిస్తామని తెలిపారు. అండర్-19 స్థాయి క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ చర్యలతో కామారెడ్డి ప్రాంత యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, పోటీ క్రికెట్‌లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-సీఐలు నరహరి శ్రీధర్ గౌడ్



కామారెడ్డి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పెరుగుతున్న డిజిటల్ యుగంలో సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి పట్టణ, రూరల్ సీఐ లు నరహరి, శ్రీధర్ గౌడ్ లు హెచ్చరించారు. ఆదివారం వారు మాట్లాడుతూవ్యక్తిగత సమాచార భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్మార్ట్ ఫోన్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డులు, సోషల్ మీడియా వినియోగం పెరగడంతో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ, పోలీసు ఉన్నతాధికారుల పేరుతో ఫోన్ చేసి బెదిరించడం, డిజిటల్ అరెస్ట్ పేరుతో భయాందోళనలకు గురిచేయడం, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ఫొటోలతో నకిలీ వాట్సాప్ ప్రొఫైల్స్ సృష్టించి డబ్బులు అడగడం వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని లింకులు, ఏపీకే ఫైల్స్ డౌన్ లోడ్ చేయవద్దని, ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్ వర్డ్ లు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దని, మొబైల్ యాప్ లను వాడే ముందు నిబంధనలు పరిశీలించాలని తెలిపారు. బలమైన పాస్ వర్డ్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

పిల్లల భద్రతపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

ఇన్ స్టాగ్రామ్, స్నాప్ చాట్ వంటి యాప్ లు వాడే పిల్లలపై తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉంచాలని, సైబర్ వేధింపులు, అపరిచితులతో పరిచయాలపై అవగాహన కల్పించాలని కోరారు. చిన్నారులకు సంబంధించిన అశ్లీల చిత్రాలు, వీడియోలను చూడడం, భద్రపరచడం, పంపడం చేస్తుంటారని ఆయన సూచించారూ.

లొకేషన్ ద్వారా 30 నిమిషాల వ్యవధిలోనే చరవాణి (ఫోన్) అప్పగింత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్ర పరిధి లోనీ దోసల గూడెం కి చెందిన దోసల వెంకట రాజం సోమవారం ఉదయం తన ద్విచక్ర వాహనం పై బరిగలగూడెం కాలనీ లోని ఆర్ఎస్ వాటర్ ప్లాంట్ నుండి నీళు ఇంటికి తీసుకు వస్తుండగా మార్గ మధ్యలో తన చరవాణిని (ఫోన్) పోగొట్టుకున్నాడు వెంటనే పోలీస్ సిబ్బంది బాల శ్రీనివాస్ కు సమాచారం అందించగా తక్షణమే తాను చకా చక్యంగా వ్యవహరించి 30 నిమిషాల వ్యవధిలోనే లొకేషన్ ద్వారా ఫోన్ కనుక్కుని వెంకట రాజం కి అందించడం జరిగింది విధులలో చకా చక్యంగా వ్యవహరించినందుకు కానిస్టేబుల్ బాల శ్రీనివాస్ ని స్థానికులు ప్రశంసించారు

శ్రీ ఆదిత్య మెడికల్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆదిత్య మెడికల్ హాల్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ హాల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన మందులను అందుబాటులో ఉంచుతూ, మెరుగైన వైద్య సేవలకు సహకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మెడికల్ హాల్ నిర్వాహకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి కేటీఆర్

రెండు వారాలుగా ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

ఎన్ హెచ్ ఎం సిబ్బందికి బీఆర్ఎస్ మద్దతు

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

నేషనల్ హెల్త్ మిషన్ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు గత రెండు వారాలుగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు, నిరసనలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో జిల్లాలో పనిచేస్తున్న ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారితో



మాట్లాడిన కేటీఆర్, కరోనా సమయంలో ఎన్ హెచ్ ఎం సిబ్బంది అందించిన సేవలను అభినందించారు. ఉద్యోగుల డిమాండ్లు



న్యాయబద్ధమైనవేనని పేర్కొంటూ, వారి పోరాటానికి బీఆర్ఎస్ నైతిక మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పీఆర్సీ ప్రయోజనాలు కల్పించామని గుర్తుచేశారు. ఎన్ హెచ్ ఎం రాష్ట్ర కమిటీ నాయకులు తమ డిమాండ్ల అంశాలు పార్టీ అధినేత కేసీఆర్‌తో చర్చించి, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ తరఫున ఏం చేయగలమో స్పష్టంగా తెలియజేస్తామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ ఎన్ హెచ్ ఎం. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులు తమ పోరాటాన్ని కొనసాగించాలని, ప్రభుత్వం స్పందించేలా ప్రజాప్రతినిధులను కలిసి సమస్యలను వివరించాలని కేటీఆర్ సూచించారు. ఎన్ హెచ్ ఎం సిబ్బందికి న్యాయం జరిగే వరకు వారి సమస్యలను తమ పార్టీ తరఫున ప్రస్తావిస్తామని తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

500 మందికి అన్నదానం చేసిన డాక్టర్ వెంకటేశ్వర్లు

కామారెడ్డి ,అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవాన్ ఆలయం ఆధ్వర్యంలో ఈ రోజు ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ పరంజ్యోతి ఆలయం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఎంతోమంది పేదలు ప్రభుత్వ వైద్యశాల పైన నమ్మకంతో రావడం జరుగుతుందని అలాంటి వారికి అన్నదానం చేయడం ఎంతగానో దోహదపడుతుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలను తెలియజేశారు. 251 రూపాయలు చెల్లించి ప్రతి నెల అన్నదానానికి సహకరిస్తున్న దాతలకు ఆలయంలో వారి పేర్ల మీద పూజలు నిర్వహించి వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ పరంజ్యోతి భగవతి భగవానుల ఆశీస్సులను అందజేయడం జరిగింది. ఈ అన్నదాన సేవా కార్యక్రమంలో పాల్గొనాలనుకున్న సభ్యులు ప్రతి నెల 251 రూపాయలను ఎర్రం చంద్రశేఖర్ 98496 01438 నెంబర్ కు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో యూసీడీ కార్యకలాపాలపై సమీక్ష సమావేశం




రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక

రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో యూసీడీ (ఖజణ) కార్యకలాపాలపై డీపీఓలు, సీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త స్వయం సహాయక సంఘాల (గ్రూ+ం) ఏర్పాటు, బ్యాంక్ లింకేజీ, మోడల్ మార్కెట్ల అభివృద్ధి, స్ట్రీట్ వెండింగ్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వీధి వ్యాపారులకు అనుకూలంగా స్ట్రీట్ వెండింగ్ జోన్లను ఏర్పాటు చేసి, వారు సులభంగా వ్యాపారాలు నిర్వహించుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అర్హులైన వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందించి, వారి జీవనోపాధిని మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో యూసీడీ పీఓలు, సీఓలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. స్వామివారి రథోత్సవం మాడ వీధుల గుండా సాగుతుండగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి రథోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వామివారి రథోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. భక్తుల కోసం స్వామివారు రథంపై ఊరేగింపుగా వస్తున్నారనే విశ్వాసం, భక్తుల ముఖాల్లో కనిపించే ఆనందం, ఆధ్యాత్మిక భావన మన సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటిచెబుతాయని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకుంటూ భక్తిభావంతో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆరాధించడం మన సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన భాగమని ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాలు, పూజలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు లోక కల్యాణాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించేవని చెప్పారు. వేద పండితుల ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రకృతి విపత్తులు, ప్రతికూల పరిస్థితులు తొలగిపోయి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారి ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం శైవ, వైష్ణవ సంప్రదాయాలకు నిలయంగా విరాజిల్లుతోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న ఆలయంతో పాటు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రాచీన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వంటి పుణ్యక్షేత్రాలు ఈ ప్రాంత ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకలని అన్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరగడం సంతోషకరమని, స్వామివారి కృపతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రికి రూ.30 లక్షల విలువైన వైద్య పరికరాలు ప్రారంభించారు







- సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్.
- కేటీఆర్ చొరవతో సీఎస్ఆర్ నిధుల ద్వారా సమకూర్చిన పరికరాలు
- రోగులకు అందుబాటులోకి తెచ్చిన కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా దాదాపు రూ.30 లక్షల విలువైన వైద్య పరికరాలు సమకూరాయి. కేటీఆర్ ఈ పరికరాలను ప్రారంభించి రోగులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కేటీఆర్ ఈ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించలేని పేదలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ఈ పరికరాలను సమకూర్చేందుకు కృషి చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ, గతంలో కల్పించిన సదుపాయాల పరిరక్షణపై నిర్లక్ష్యం చూపుతోంది. ఈ నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగుల అవసరాలను గుర్తించి, సీఎస్ఆర్ నిధుల ద్వారా సుమారు రూ.30 లక్షల విలువైన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరికరాల వినియోగంతో ఆసుపత్రిలో వైద్య సేవలకు అవసరమైన సదుపాయాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి పేద రోగికి నాణ్యమైన వైద్యం అందాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం సిరిసిల్ల ప్రజలకు ఉపయోగపడనుంది. వైద్య పరికరాలను సమర్థవంతంగా వినియోగిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని స్థానికులు ఆశిస్తున్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి


-సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్


-విద్యార్థులు చదవడంతో పాటు పాఠ్యాంశాలను అర్థం చేసుకునేలా బోధన సాగాలి


తెలంగాణ పత్రిక అక్టోబర్:26 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ప్రతినిధి :

సుజాతనగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు శాతం, తరగతి గదుల నిర్వహణ, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతంపై ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పండుగ సెలవుల అనంతరం పాఠశాలకు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం 8వ తరగతి ఏ, బి సెక్షన్ల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులను పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను చదవాలని కోరడంతో పాటు, చదివిన అంశాలను తెలుగులో వివరించాలని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు ఆంగ్ల పాఠ్యాంశాలను చదవడంలో, వాటి అర్థాన్ని వివరించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆంగ్ల ఉపాధ్యాయుడిని ఆదేశించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను చదవడం మాత్రమే కాకుండా, వాటిలోని విషయాలను అర్థం చేసుకుని తమ మాటల్లో వివరించే సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు. ఇందుకు అనుగుణంగా బోధనా పద్ధతులను మెరుగుపరచాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. 8వ తరగతి ఏ సెక్షన్‌లో ఫిజిక్స్ పాఠం జరుగుతున్న సమయంలో తరగతి గదిని సందర్శించిన కలెక్టర్, పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులను అడిగారు. విద్యార్థులు ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పడంతో వారిని అభినందించారు. పాఠ్యాంశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించేలా బోధన సాగాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తితో మాట్లాడుతూ, తరగతి గదుల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని ఆదేశించారు. అవసరమైన పాఠ్యాంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థుల్లో చదవడం, అర్థం చేసుకోవడం, విషయాలను విశ్లేషించి వివరించడం వంటి నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు మరింత ఆసక్తితో చదువుకునేలా ప్రోత్సహిస్తూ, మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలోని భవన సముదాయం, సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ల్యాబ్‌కు ప్రవేశ మార్గం, మెట్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గరుడసేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేటీఆర్







-భక్తజన సందోహంతో కళకళలాడిన లింగన్నపేట.

-వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గరుడసేవ మహోత్సవం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం గరుడసేవ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన స్వామివారిని గరుడ వాహనంపై పురవీధుల గుండా ఊరేగించారు. స్వామివారు గ్రామ వీధుల్లో విహరిస్తుండగా భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ గరుడసేవ మహోత్సవానికి సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హరిహర ఆలయంలో వేద పండితులు రాధాకృష్ణ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించగా, మంగళవారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం జరగనుంది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో వివిధ దుకాణాలు ఏర్పాటు చేయడంతో జాతర వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కేడీసీసీబీ మాజీ అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు, సర్పంచ్ పిట్ల ఎల్లయ్య, సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమా, ఆలయ కమిటీ చైర్మన్ పాపారావు, నాయకులు సాకేత్‌రావు, గూడూరు ప్రవీణ్, లింగన్నగారి దయాకర్‌రావు, కొమిరిశెట్టి లక్ష్మణ్, చెవుల మల్లేశం, పాపగారి వెంకటస్వామి గౌడ్, గంధ్యాడపు రాజుతో పాటు పలువురు నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 26

ఓదెల వాల్మీకి బోయ సేవా సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించి . వాల్మీకి మహర్షి స్మరించుకొని జయంతి వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ వేడుకల్లో సామాజిక వర్గ సభ్యులు, ఉత్సాహంగా పాల్గొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తదనంతరం అధ్యక్షులు సదానందం మాట్లాడుతూ ఆరు దశాబ్దాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో ఎస్టీ జాబితాలో బోయ కులం ఉండేదని కానీ దాన్ని తొలగించి బీసీల్లో కలిపి బోయలకు అన్యాయం చేశారని దీని మూలంగా విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ అనేక విషయాలలో అవకాశాలను కోల్పోయి అన్యాయం జరిగిందని కావున వెంటనే వాల్మీకి బోయలను బీసీ ఏ నుండి ఎస్టీ జాబితాలోకి పునరుద్ధరించి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలోఓదెల వాల్మీకి బోయ కుల సంఘం అధ్యక్షులు బోయ సదానందం ప్రధాన కార్యదర్శి మీనుగు సంతోష్ కోశాధికారి మీ నుగు రమేష్ సంఘ పెద్ద బోగె కనకయ్య సంఘ సభ్యులు బోగె కుమార్, బోగె శ్రీనివాస్, బోగె బిక్షపతి,బో గె కుమార్,మండల రాజు, పెనుకుల రమేష్, బోగె నవీన్, కుడుదుల సతీష్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు